సంపుటం 13 సంచిక 250 రిజిష్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 10-10-1960 సోమవారం సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ. 4 పేజీలు 7 నయాపైసలు

నెహ్రూతో వెనుకబడిన తరగతుల పోటీ?

పాట్నా, అక్టో 9. వెనుకబడిన తరగతుల పార్టీ వచ్చే ఎన్నికలలో అలహాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రధాని నెహ్రూకు పోటీగా ఒక అభ్యర్థిని నిలపడానికి నిర్ణయించుకొన్నారని పార్టీ అధ్యక్షుడు శ్రీ చందపూరి నేడొక ప్రకటన చేశారు. వెనుకబడిన తరగతుల కమిషన్ సిఫార్సుల్ని అమలుజరపకపోవడం, ప్రస్తుతం వెనుకపడిన తరగతులకిస్తున్న సౌకర్యాల్ని కేంద్రం ఉపసంహరించుకోవాలని అనుకోవడం అనే సమస్యలపై తాము యీ పోటీకి దిగుతున్నట్లు ఆయనన్నారు.

ఉత్తరదేశంలో వరదల బీభత్సం

లక్నో, అక్టో 9: క్షణక్షణం పెరుగుతున్న గోమతీ నది నీటిమట్టం 1923 నాటి 368 అడుగులకుకూడ మించిపోయింది. గంటకు అంగుళంన్నర చొప్పున యింకా పెరుగుతున్నది. వరద నీటితో నగరంలో కొంత భాగం మునిగింది. రాకపోకలకు అంతరాయం కల్గింది. ముఖ్యమంత్రి నివాసగృహం గోడకు వరద నీరు తాకుతున్నది. నీరు రాజభవనం ఆవరణలోకూడ ప్రవేశించినది. ఎడతెగని వర్షాలవలన కాన్పూర్ నగరంలో యిండ్లు కూలి గతవారంలో 20 మంది చనిపోయినట్లు, నలుగురు తీవ్రంగా గాయపడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. గంగానది వరదలలో ఉంది.

దిమ్మాకి దిగిన అకాలీ ఖైదీలపై కాల్పులు: ఆరుగురి మృతి

'కాశ్మీర్ సమస్య మంత్రపేటిక వంటిది'

తెరిస్తేచాలు ఎన్నో ఘోర పరిణామాలు సంభవించవచ్చునని శ్రీ నెహ్రూ

న్యూయార్క్, అక్టో 9

కాశ్మీర్ విషయంలో ప్రస్తుతపరిస్థితిని ఏమాత్రం మార్చడానికి ప్రయత్నించినా మంత్రపేటికను తెరిచినట్లే అయి పిమ్మట అవాంఛనీయ ఫలితాలన్నింటినీ అనుభవించాల్సి రాగలదని నిన్న టెలివిజన్ ఇంటర్వ్యూలో భారతప్రధాని శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

ఒక అమెరికన్ విలేఖరి ప్రశ్నకు జవాబుఇస్తూ శ్రీ నెహ్రూ కాలువ నీటి తగాదా వేరేస్థాయి విషయమనీ కాశ్మీర్ సమస్య స్థాయికి దానికీ సంబంధము ఏమీలేదనీ అన్నారు. మా ఉద్దేశము ప్రకారం మా కాశ్మీర్ ప్రాంతముపై పాకిస్తాన్ దురాక్రమణ జరిత అక్కడే తిష్ఠవేసి కదలడంలేదు, మరి పాకిస్తాన్ ఉద్దేశంవేరుగాఉంది; పైగా కాశ్మీర్‌లో యుద్ధ విరమణ జరిగిన తర్వాత గడిచిన 12 సంవత్సరాలలో భారతాధీనంలోని కాశ్మీర్‌లో ఎన్నో అభివృద్ధి పనులు సాగాయి, రెండుజనరల్ ఎన్నికలు జరిగాయి—తగు అధికారాలతో అసెంబ్లీ పనిచేస్తున్నది, అదే కొన్ని కేంద్రీ వ్యవహారాలలో మినహా మిగిలిన అన్ని కాశ్మీర్ విషయాలనూ అ అసెంబ్లీయేనిర్ణయిస్తుంది పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌తో ఆవగింజంత పనయినా జరుగలేదుఅని శ్రీ నెహ్రూ వివరించి కాశ్మీర్ సమస్య స్థాయి ప్రత్యేకమయినదని ధ్రువ పరిచారు.

(4 వ పేజీ చూడుడు)

ఇతర పార్టీలతో స్వతంత్ర పార్టీ ఎన్నికల పొత్తు

కమ్యూనిస్టు పార్టీతో మాత్రం పెట్టుకోమని రాజాజీ

త్రివేండ్రం, అక్టో 9

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి యిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ 1962 జనరల్ ఎన్నికలలో తమ పార్టీ యితర పార్టీలతో పీలయినంతగా పొత్తు పెట్టుకొంటుందని సూచించారు.

అయితే కమ్యూనిస్టు పార్టీతో మాత్రం తమ పార్టీ పొత్తుపెట్టుకోదన్నారు. అకాలీదళ్, డి. ఎం. కె. వంటి పార్టీలుగాని వర్గాలతో ముఖ్యముగా తాము పొత్తు పెట్టుకొంటామన్నారు.

పి. ఎస్. పి. తోని చాల మంది నాయకులు స్వతంత్ర పార్టీలో చేరగలరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

శ్రీ నెహ్రూ నిర్వేదం

'నాపట్ల ప్రజలు చూపే అభిమానానికి తిరిగి నేనేమి ఇవ్వగలను?'

న్యూయార్క్, అక్టో 9

ప్రజలు ప్రయత్న పూర్వకముగా నైనా సరే ద్వేషభావానికి బదులు స్నేహ భావాన్ని పెంపొందించుకొంటే పంచ సమస్యలన్నింటా చాల తేలికగా వ్యవహరించ వచ్చునని యీవేళ భారత ప్రధాని శ్రీ నెహ్రూ న్యూయార్క్ యూనివర్సిటీ హాలులో భారతవిద్యార్థుల సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఆయన యీ వేళ విద్యార్థులతో చాల కులాసాగామాట్లాడారు. టేబులు చివరకు వచ్చికూర్చుని ముచ్చట్లాడుతున్నట్లుగా ఆయన గాంధీజి కాలములో భారతదేశమూ భారతీయులు ఎలా మారారో చెప్పారు. గాంధీజీ రప్పుడూ ప్రతికక్షులంటే చాల ఔదార్యము చూపేవారు. వారిని గెలవడమే ఆయన లక్ష్యం. ఔదార్యప్రకటన వలన ఆయన గెలుపు సాధించలేకపోయినా ప్రతికక్షులు బలహీనపడకుండా పోయేవారుకారు. ఈ పద్ధతి వలన ఇంగ్లీషువారు ప్రజలపై కాల్పులు జరిపి ఎందరినో హతమారుస్తున్నప్పటికీ బ్రిటిష్ పౌరుడు భారతీయుల గుంపు మధ్య నుంచి భద్రంగా వెళ్ళగలిగేవాడు. ఇదిమాత్రం గొప్ప విజయము అని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

ఇక్కడ విద్యాభ్యాసా నంతరము ఇండియాకు తిరిగివచ్చినప్పుడు ఇక్కడి పరికరాలు సౌకర్యాలు అక్కడలేవని నిరాశచెందరాదనీ అక్కడ తోటిప్రజలతో కలిసి వారి సహకారంతో పని చేయడానికి పూనుకోవాలనీ శ్రీ నెహ్రూ అన్నారు.

తృతీయ ప్రణాళికను ఆశావాద దృక్పథముతో పరిశీలించ వలసిందని ఆయన కోరారు.

అనేకదేశాలు తాను పర్యటించానని అన్నిచోట్లా ప్రజలు తన పట్ల ఆదరాభిమానాలు చూపుతున్నారనీ భారతదేశంలో తనపట్ల భారతీయులు చూపే అభిమానంఅవధిలేనిదనికూడా శ్రీ నెహ్రూ కృతజ్ఞతాపూర్వకంగా తెలిపారు. నన్ను వీళ్లు ఇంతగా అభిమానిస్తూ గౌరవిస్తున్నారు కదా, పరిగి వీరికి నేనేమి ఇవ్వగలను- అని చాలాసార్లు తాను నిర్వేదం పొందుతుంటానని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

ఆయన అరగంటసేపు ప్రసంగించి తరువాత విద్యార్థులతో కలిసిపోయి కొంతసేపు తిరిగారు,

భటిండా జైలులో ఖైదీల అరాచక చర్యలు

జైలు సిబ్బందిని తరిమివేస్తూ, పోలీసులపై యిటికల వర్షం కురిపించిన వైనం

భటిండా, అక్టోబరు 9

భటిండా జైలులో అకాలీ ఖైదీలు దొమ్మికి పూనుకోవడంతో వారిపై పోలీసులు కాల్పులు జరపగా ఆరుగురు చనిపోయారనీ, సుమారు 50 మంది గాయపడినారనీ తెలుస్తున్నది.

ఖైదీల కొన్ని డిమాండ్లను జైలు అధికార్లు నిన్న నిరాకరించడంతో వారు నేటి ఉదయం భోజనం చేయలేదు. తమ బారక్స్‌కు తిరిగి వెళ్ళమన్నారు కూడ. పైగా జైలు ఆవరణలో విజృంభించి జైలు సిబ్బందిని బయటకు నెట్టివేయబోయారు. తరువాత గోడల్ని పడగొట్టి లోపలికి వచ్చే ప్రయత్నంలోఉన్న పోలీసులపై యిటికలు విసిరారు. అప్పుడు పోలీసులు పైకప్పులనుండి బాష్పవాయువును ప్రయోగించారు. ఖైదీలు మళ్ళీ యిటికలు వేశారు. లాఠీస్పీకర్లతో హెచ్చరికలు చేసినా ప్రయోజనం లేకపోయింది. పోలీసులు కాల్పులు జరిపారు.

జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ దాస్ నేటిరాత్రి హుటాహుటిగా చండీఘర్ నుండి బయలుదేరివచ్చారు.

శాలిస్బరీలో అల్లర్లు

9మంది ఆఫ్రికన్ల మృతి

శాలిస్బరీ(దక్షిణరొడేషియా),అక్టో9 దుకాణాల్ని ధ్వంసం చేస్తూ, లూటీలుసాగిస్తూ, నీరుపావుల్ని స్వాధీనం చేస్తూ పలువురు ఆఫ్రికన్లు యిక్కడి వీధుల్లో అరాచకం సృష్టించిన ఫలితంగా 9గురుఆఫ్రికన్లు చనిపోయారు. చాలమంది గాయపడ్డారు.

ఒక ఐరోపియ మోటార్ యజమాని ఒక ఆఫ్రికన్ సైకిలిస్టు పైకి కారునునడిపి ప్రమాదానికి గురి చేసిన ఫలితంగా యీ అల్లర్లు చెలరేగాయి.

తహసీల్, బి. డి. ఓ ఆఫీసుల్లో తెలుగు టైప్‌రైటర్ల ఏర్పాటు

అధికార భాష అమలునకు తొలి చర్య

హైద్రాబాద్, అక్టోబర్ 9

ప్రారంభిక చర్యగా తహసీలు కార్యాలయాలలోను, బ్లాకు డెవలప్‌మెంటు కార్యాలయాలలోను, తెలుగు టైప్‌రైటర్లను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది.

ఈసందర్భంలో టైప్‌రైటర్లనిర్మాణంలో వేరెన్నికగన్న గాడ్రేజ్, హాల్డా, రెమింగ్‌టన్ కంపెనీల ప్రతినిధులు రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం.పి. పాయిని గతవారం కలుసుకొన్నారు.

ఈకొత్త టైపురైటర్లలో అమర్చవలసిన కీబోర్డును ఆ ప్రతినిధులకు యిస్తూ, రాష్ట్రప్రభుత్వ ఆమోదం కొరకై వారిని అయినంత తొందరలో తమ ప్రతిపాదనలను పంపవలసినదిగా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి.పాయ్ కోరారు. రాష్ట్రప్రభుత్వం తన అంగీకారాన్ని యివ్వగానే ఈ కొత్త టైపురైటర్లు సరఫరా చేయబడుతవని ఆశింపబడుచున్నది. ఈ టైపురైటర్లు క్రమంగా ఇతర కార్యాలయాలకు కూడ సరఫరా చేయబడును.

పంచాయితీలు, సమితులు, జిల్లా పరిషత్తు ఎన్నికలు

పార్టీ రహితంగా జరిగేటట్లు అన్నిపార్టీలూ ఒప్పందానికి రావాలని శ్రీమన్నారాయణ

ముస్సూరీ, అక్టో 9

గ్రామ పంచాయితీలు, బ్లాకు సమితులు, జిల్లాపరిషత్తులు పార్టీ రాజకీయాలకు అతీతంగాఉండేటట్లు అన్ని రాజకీయ పార్టీలూ ఒకవిధమైన పెద్దమనుష్యుల ఒప్పందానికి రావాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్నారాయణ నేడిక్కడ సమాజాభివృద్ధి కేంద్ర పరిశీలక సంస్థ సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

అట్టి సాంప్రదాయం ఆయా రాజకీయ పార్టీలకుకూడ చాల ఉపయోగకరమనీ, పార్టీలలో క్రమశిక్షణ సక్రమముగా ఉండడానికి దోహదం చేస్తాయనీ ఆయనన్నారు.

సమాజాభివృద్ధి, పంచాయితీ సంస్థల ప్రాతిపదికపై యీ కృషి జరుగవలసి ఉన్నందున, ఆ పదవులకు పార్టీ ప్రాతిపదికపై పోటీలు జరిగితే పంచాయితీ విధానమే ఛిన్నాభిన్నం కాగలదన్నారు.

సహకారోద్యమం సమాజాభివృద్ధి బ్లాకులకు పునాది అన్నారు.

యీ వార్తవిని ఆందోళనపడుతునారు. బలవంతాన పార్లమెంటును రద్దు చేయించి ఉంచడంకన్న తాము ప్రాణత్యాగానికయినా సిద్ధపడి పార్లమెంటును వ్యవస్థీకరింప జేస్తామని చాల మంది ప్రతినిధులు స్పీకర్ కూడ ఈ మధ్య సమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డుకు కేబుల్లు పంపి ఉన్నారు. కాంగోలో పూర్తిగా పార్లమెంటరీ విధానాన్ని అమలుపరచ నివ్వాలని శ్రీ నెహ్రూ సమితిలో కావించిన ప్రసంగం వీరికి చేయూతను ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

కాంగో పార్లమెంటులో 137మంది ప్రతినిధులున్నారు. వీరిలో చాల మందిని చీలదీసి తనవైపు త్రిప్పుకోడానికి కల్నల్ మొబుటూ ప్రయత్నించినప్పటికీ మాజీ ప్రధాని పాట్రిస్ లుముంబాబలరి ఇంకా 59 వరకూ ఉన్నట్లు తెలుస్తున్నది. పాంబే పార్టీకి చెందిన 8 మంది కటాంగా ప్రతినిధులు పార్లమెంటు సమావేశానికి రారు. పైగా చిన్నచిన్న వర్గాలవారు మరో 40మంది ఉన్నారు. వీరిలో చాల మంది తనను బలపరుస్తారనిలుముంబా ఆశిస్తున్నాడు.

నిన్న లియొపాల్డు విలీలో పోలీసు దళాలకు జీతాలు లేనందున సంభవించిన విప్లవం 9 గంటలసేపు 20 మంది అధికారుల్ని బంధించి సంప్రదింపులు జరిపిన అనంతరం సమసి పోయినట్లు కూడా వార్తచేరింది.

మొబుటూ పలాయనం?

కాంగోలో తీవ్ర పరిణామాలు సంభవిస్తాయన్న అనుమానంతో కల్నల్ మొబుటూ తన కుటుంబంతో సహా బెల్జియంకు పారిపోయాడని ఒక వార్త తెలిసింది. మొబుటూ తన సేనలకు జీతాలివ్వలేక ఇబ్బందికర స్థితిలోపడి పరారీ అయ్యాడట.

హిమాలయ పర్వతాలు

ఇప్పుడు చొరరానివిగా లేవని రాష్ట్రపతి

జోషిమఠ్, అక్టో 9

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు నిన్న బదిరీనాథునుండి యిక్కడికి వచ్చారు. నేడిక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ హిమాలయాలు చొరరానివిగా యిప్పుడు లేవనీ, అందువలన నిరంతరం అప్రమత్తతతో ఉండాలనీ కొత్తగా ఏర్పాటు కాబడిన చమోలి ప్రదేశాన్ని జిల్లాప జలకు విజ్ఞప్తి చేశారు

చమోలి జిల్లా సలహా సంఘం సమర్పించిన సన్మాన పత్రానికి జవాబిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యీ జిల్లా అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధతీసుకొంటాయని రాష్ట్రపతి అన్నారు.

రాజ్యసభలోని ప్రజా సోషలిస్టు సభ్యుడు శ్రీ గంగాచరణ్ సిన్హా యీ యాత్రలో రాష్ట్రపతి వెంట నున్నారు.

నేడేకాంగోపార్లమెంటు సమావేశం

కల్నల్ మొబుటూ పరారీ అయ్యాడా?

లియొపాల్డువిలి, అక్టో 9

కాంగోలో రాజకీయ పరిస్థితుల పరిశీలన నిమిత్తం అక్టోబరు 10వ తేదీన కాంగో పార్లమెంటు అసాధారణ సమావేశం ఏర్పాటు చేయబడింది-

రేపు ఉదయం 9గంటలకు అందరు ప్రతినిధులూ హాజరు కావలసిందిగా దిగువసభ స్పీకర్ నేడు ప్రకటించాడు.

కల్నల్ మొబుటూ యీ పార్లమెంటు సమావేశాన్ని సాగనిస్తాడా అనీ భవనాన్ని రక్షిస్తున్న మొబుటూ దళాన్ని ఎదిరించి పార్లమెంటు సభ్యులు సమావేశానికి హాజరవుతారా అనీ సమితి కేంద్ర కార్యాలయం వారు

కోస్తా జిల్లాలకు మిడతల ప్రమాదం

అయితే కొత్తగా మిడతల దండ్లేవీ రాష్ట్రంలో ప్రవేశించలేదని ప్రకటన

హైద్రాబాదు, అక్టో 9

గత 24 గంటలలో కొత్తగా మిడతల దండ్లేవీ ఆంధ్రప్రదేశ్‌లో చొరబడలేదని వ్యవసాయ శాఖ డైరెక్టర్‌కు జిల్లా కేంద్రాలనుండి నేడు చేరిన సమాచారంవలన తెలుస్తున్నది.

గుంటూరులో ప్రవేశించిన మిడతల దండ్లు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలమీదుగా తూర్పు గోదావరి జిల్లాలోని కేంద్ర బెల్టాలో ప్రవేశించినవి.

వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మొక్కల రక్షణాధికారి తదితరుల సహాయంతో సంచార శకటంపై ఆ ప్రాంతానికివెళ్ళి మిడతలపై పోరాటం జరుపుతున్నారు.

ఆ మిడతలు మొక్కలపై పడి పంటలకు నష్టం కలగకుండా యీ మూడు జిల్లాలలో రెవిన్యూ, వ్యవసాయ శాఖలవారు, స్థానికోద్యోగులు చాల శ్రద్ధతీసుకొన్నారు. డప్పులు వాయించి, పొగపెట్టి వాటిని తరిమికొట్టారు. విద్యార్థులు కూడ యీ కృషిలో బాగా తోడ్పడ్డారు.

మహారాష్ట్రలోని అకోలా, బుల్గానాలోగల మిడతల దండ్లు, తూర్పు దక్షిణ దిశలుగా ప్రయాణమై నరిహద్దు జిల్లాలకు నష్టం కల్గించవచ్చునని వ్యవసాయ శాఖాధికారులు హెచ్చరిక చేశారు.

కోస్తా జిల్లాకు ప్రమాదం?

విజయవాడ, అక్టో 9: 25 సంవత్సరాలలో ఎన్నడూ మిడతల ప్రమాదం లేని కోస్తా జిల్లాలకు మిడతలవలన పంటలు నాశనమయ్యే ప్రమాదం కావచ్చేటట్లున్నది.

గుంటూరు జిల్లాలో శుక్రవారం ప్రవేశించిన మిడతలు ఆరోజు సాయంత్రం కృష్ణానదిదాటి వుయ్యూరు, భీమవరం వైపు పురోగమించినవి. క్రిమిహారుల్ని విస్తారంగా వాడి వ్యవసాయ, రెవిన్యూ ఉద్యోగులు పంటల్ని రక్షించే కృషిలో నిమగ్నమైనారు.

అటవీ శాఖోద్యోగులు, స్థానిక విద్యార్థులు 50 మైళ్ల దూరంవంకూ మిడతల్ని తరిమికొట్టారు. డప్పులు వాయించి మొక్కలపై స్థిరపడబోయే మిడతల్ని తరిమివేశారు.

చేనేత సహకార సెంట్రల్ బ్యాంక్

నేత సంఘాలకు ఆర్థిక సహాయం చేసేందుకు నెలకొల్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 9

చేనేత వారి సహకార సంఘాలకే ప్రత్యేకంగా ఆర్థిక సహాయం చేసే నిమిత్తం సహకార సెంట్రల్ బ్యాంక్ నొకదానిని నెలకొల్పాలని చేనేత సహకార సంఘాలకు రిజర్వు బ్యాంక్ ఆర్థిక సహాయంచేసే విషయమై జరిగిన ఆంధ్రప్రదేశ్ గోష్ఠి సిఫార్సు చేసింది.

రిజర్వు బ్యాంక్ డిప్యూటీ గవర్నరు శ్రీ బి వెంకటప్పయ్య ప్రారంభోత్సవం చేసిన యీ గోష్ఠి నేటి సాయింత్రం ముగిసింది.

తాము పొందిన నష్టాలు కారణముగా అనేక వీవర్స్ సంఘాలు రిజర్వు బ్యాంక్ నుండి ఋణాల్ని పొందలేకపోతున్నందున ప్రభుత్వము వాటి రిజర్వుల్ని సర్దుబాటు చేసి ఋణాలివ్వాలని రిజర్వు బ్యాంక్‌ను కోరాలని సూచించబడింది.

రిజర్వు బ్యాంక్ యిచ్చే ఋణాల విషయమై సెంట్రల్ బ్యాంకులు స్వల్పకాలిక ఋణాలుగాక, రొక్కం చెల్లించాలని గోష్ఠి కోరింది. రిజర్వు బ్యాంక్ కేంద్ర బ్యాంక్‌లకిచ్చే ఋణాలకు భారత ప్రభుత్వం గ్యారంటీ యివ్వాలనికూడా కోరబడింది.

దీపావళి పండుగ అమ్మకము

వివాహములకు మరియు శుభకార్యములకు తగిన బనారస్ చీరెలు మరియు నూతన డిజైనులలో కాశ్మీర్ సిల్క్ చీరెలు ఇప్పుడే వచ్చినవి.

ఫ్యాషన్స్

పార్కులేన్; (ఫోన్. 6258) సికింద్రాబాద్.

(A. A.)



ఇంజక్షను విధానము ఆయుర్వేదసమ్మతమా?

డా॥ డి. హనుమంతరావు

"ఇంజక్షన్" అనగా సామాన్యార్థం తగిన పనిముట్టుతో శరీరములోనికి ఔషధ ద్రవమును ప్రవేశపెట్టుట. పిచికారులతోగానిలటువంటి పనిముట్టుతో గాని ప్రవేశపెట్టు పద్ధతి నే వైద్యశాస్త్రమున ఉపయోగింపబడుపదము "ఇంజక్షన్" అను మాటగా వాడుకలో నున్నది.

వేదకాలము మొదలు వాగ్భటుని కాలమువరకు మనదేశమున ఆయుర్వేద వైద్యాంగములగు "సూచీముఖయంత్రి, శల్యతంత్రము"మిక్కిలి ఉచ్ఛదశలో నున్నట్లును శుశ్రుతాది శస్త్రచికిత్సా నిపుణులు గొప్పగొప్ప రోగములకు శస్త్రచికిత్సలు సూచీముఖయంత్రి ప్రయోగములు జయప్రదముగా జరిపినట్లును ఆయుర్వేద వైద్యశాస్త్రమును కూలంకషముగా చదివినవారికి బోధపడగలదు. రెండు వేలసంవత్సరములకు పూర్వమే శస్త్రచికిత్సయందు సూచీముఖ యంత్ర ప్రయోగమునందును పూర్వాచార్యులకుగల వైపుణ్యమునుజూచిఈకాలపు వారు ఆశ్చర్యమును పొందుచుండ, అత్యంత స్వల్ప విషయమగు "ఇంజక్షన్"ల పద్ధతి ఆయుర్వేదమున లేదనుట గాని దేశీయవైద్యులు వీనిని వాడరాదనుట గాని అసమంజసము.

సూచికాభరణ రసము, సూచీముఖ రసము, పాశుపతాస్త్ర రసము, బ్రహ్మాస్త్ర రసము, ఆఘోరాస్త్ర రసము, ఈ మొదలగు ఔషధములను "సూచి" వ్యధనముచే వాడుచుండినటుల నిదర్శనములు కనుపించుచున్నవి. వీనిని బ్రహ్మద్వారమున గాని, తాలుప్రదేశమునగాని, శిరస్సున గాని సరాసరిచీరి రక్తమున కలియుటకయి సూదితో యిట్టి ఔషధములను ప్రవేశపెట్టుచుండెడివారు. ఇట్టి ఔషధములు రక్తముతో కలియుటతోడనే అపాయస్థితి యందున్న వ్యాధికూడ చికిత్సాసాధ్యమగునని కొన్ని ప్రాచీన ఆయుర్వేద గ్రంథములయందు చెప్పబడినది. వీని వాడుక నేటికిని ఆయుర్వేద వైద్యమునగలదు. వీనిఫలితములను మనము చికిత్సాచరణమున అవలోకించుచునే యున్నాము. రక్తములోనికి ఔషధము నెక్కించుటయే యిందలి ప్రధాన కర్తవ్యము ఈ విధానము ననుసరించియే అల్లోపతీయులు రక్తనాళములోనికి ఔషధము ఎక్కించుచున్నారు. ప్రాచీన ఆయుర్వేద వైద్యశాస్త్రములను ఆంగ్లేయులు బాగుగా పరిశోధించియే ఇంజక్షన్ అనునామముతో వాడుకొనుచున్నారు. ఇన్‌జెక్టు అనగా లోనికి పంపు అనుపదము ననుసరించి నది. సూదిద్వారా ఔషధమును రక్తనాళములోను, కండరములోను, చర్మములోను ఇంకను వివిధ శరీరభాగములలోనికి ఎక్కించుటనే ఇంజక్షన్ అని పిలుచుచున్నాము. ప్రాచీనార్యులు ఇంజక్షన్ నామమును "సూచీముఖ ప్రయోగమని వాడుచుండెడివారట.

వివిధవ్యాధులకు ఇంజక్షన్ రూపమున మందులను వాడుపద్ధతి పూర్వికులకు తెలియకపోలేదు. చరక, శుశ్రుతాదులనుండియే భిన్నభిన్న శాఖలుగల వివిధ వైద్య పద్ధతులు బయలువెడలినవి. ఇందుగురించినవర్ణన ఆయుర్వేదములో లేదనియు యెక్కువగా ప్రజలు సందేహించుచున్నారు. కాని యది నిజముకాదు. మనశాస్త్రములోను యీ పద్ధతి స్పష్టముగా నిరూపింపబడియున్నది.

రసశాస్త్రములో ఇట్లు చెప్పబడినది. "రక్తభేషజ సంప్రక్షాన్ మృతాన్ అష్టాపి జీవతి" కొన్ని సంవత్సరములక్రిందట బెంగాల్ ఆయుర్వేద పరిశోధనలలో ఆరితేరినమహానుభావుడు. అపూర్వ పరిశోధనాచార్యులగు వైద్యరత్న శ్రీ జగదీశ చంద్రబోస్ మన సూతికాభరణ రసముతో ఒకప్పుకు ఈ ఔషధమును సూదిద్వారా ప్రయోగించి దాని జీవముపైనను హృదయ గతిపైనను కలిగిన ఆశ్చర్యకరమయిన ఫలితములను కనుగొనిన విషయము మనకు విదితమయియున్నది. ఈ విధంగా ప్రకృత కాలమునపాశ్చాత్యవైద్యులుసూదులనుండి ఔషధములఉపయోగించుట విదితమే. ఇట్టి ప్రయోగములయందు ప్రాచీన కాలముననే ఆర్యులు నేర్పరులనుటకనేక ప్రమాణములు కనబడుచున్నవి. నవీన యంత్రశస్త్రముల స్వరూపము ప్రయోజనము పరిశీలించి చూచినచో నేటివన్నియు చాలవరకు ప్రాచీన కాలపుఆయుర్వేద శాస్త్రము వాటి ననుసరించి యేర్పడినవేనని కూడ తెలియగలదు.

నేడు విదేశ వైద్యంలో వాడుకలోనున్న యంత్రశస్త్రము లన్నియు ఆయుర్వేదము ననుసరించి యేర్పడినట్లు తెలియుచున్నది. ఇందుముఖ్యముగా చూడతగిన గ్రంథము "సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆఫ్ హిందూస్" అనుగ్రంథము శ్రీ గిరీంద్రనాథ్ ముఖర్జీ బొంబాయి నివాసి రచించిన దానిని చూచినచో భారతీయుల ప్రతిభ తెలియగలదు.

మనవైద్యశాస్త్రమున ఇట్టి పనులకు తగు యంత్ర సాధనములు లేవని తర్కవితర్కములలో అంగీకరించినను అవసరమునుబట్టి నూతన యంత్ర పరికరముల నిర్మించుకొనుటకుగానివాడుటకుగాని శాస్త్రకారులు అనుజ్ఞయిచ్చియేయున్నారు. నేడు ఇంజక్షనులకయి వాడబడు పలురకముల పిచికారులు దేశకాల పరిస్థితులను బట్టి అందరును పరిగ్రహింప తగినవేనునట గూడ శాస్త్రరీత్యా పై వాక్యముల వల్ల సిద్ధించుచున్నది. ఈ విషయమును గ్రహించినచో ఔషధమును శరీరములోనికి ప్రవేశపెట్టుసూచీముఖయంత్ర సాధనము మనకు లేదని చెప్పు వారుండరు. ఇక నీవిషయము ఆయుర్వేద శాస్త్రసమ్మతమేయగుచో ఆశాస్త్రము నందు చెప్పబడిన సాధనములతో ఆ ఔషధములను ఏలవాడుచున్నారను ఆక్షేపణరాగలదు. ఈ ప్రశ్నకు లోకప్రవృత్తియే సమాధానమీయగలదు. దేశకాల పరిస్థితులను బట్టి మార్పు నొందనిదేదియును లేదు చైతన్యమయమగు లోకము యెడతెగక అభివృద్ధి నొందుచున్నప్పుడు లోకశ్రేయమును గోరిప్రవర్తిల్లినశాస్త్రములునుఅభివృద్ధి నొందుచుండుట సహజము. నేటిసిరంజి నిర్మాణము నాజూకుగా నున్నప్పుడు మనము దానిని వాడుట తప్పగునేని ఇట్టిసౌకర్యములను ఉపయోగించుకోలేని మనము ఈ కాలమున ఉండుటయే ఒకతప్పుకావచ్చును. మానవ బాధానివారణమే వైద్యశాస్త్ర ప్రయోజనము. అసలు ఈపద్ధతి మంచిదికాదని వాదించు వైద్యులు లేరు. కనుక మనము ప్రజా సామాన్యమునకు మనవైద్యముపై ఆదరాభిమానముల గల్గించి పురోభివృద్ధికయి వలయు మార్గముల ననుసరింపవలసియున్నది.

ఆయుర్వేద ఇంజక్షనులు తయారుచేసే సంస్థలు నేడు దేశమున బహుప్రచారములో నున్నవి. ఆయుర్వేద వైద్యులందరును విరివిగా ఉపయోగించుచున్నారు. శాస్త్రరీత్యా వీని పుట్టుపూర్వోత్తరములు విచారించి ఆయుర్వేద వైద్యశాస్త్రమున ఇంజక్షన్ పద్ధతి నిరూపించబడియున్నదో లేదో లోకమునకు తెలుపవలసిన బాధ్యతమా అందరిపైనున్నది ఇట్టివిమర్శనకు గడంగుటకు మంచి శిక్షణపొందుట ముఖ్యావసరమయియున్నది.

నేడు ఆంగ్లేయ వైద్యములో ప్రధానమగు శస్త్రచికిత్స, పూర్వము మనకత్యధిక ప్రచారమునందున్నదని చరిత్రలవలన తెలియుచున్నది. "ధన్వంతరి" శల్యతంత్రమునందు ప్రముఖుడు శల్యశాస్త్రమునందు పారంగతుడని గౌరవ నామముగా ధన్వంతరియని పేరు కలిగినది. శల్యసూచీ శాస్త్రములనునవి ప్రస్తుతము గ్రంథస్థముగా లేనందున యెక్కువ ప్రచారములోనికి రాలేదు. మనకు క్రొత్తది అనిపించుచున్నది ప్రాచీనమునుండి గొప్ప గొప్ప వైద్యనిపుణులు మహర్షులు బహుళ ప్రచారములోనికి తెచ్చియున్నారనుట నిశ్చయము.

ఆయుర్వేద అభివృద్ధికి బౌద్ధులు దేశములో "తక్షశిల" "నలందా" "ఉజ్జయిని" "కాశీ" మొదలగుచోట్ల విశ్వవిద్యాలయములుకట్టిఆయుర్వేద విద్య అమితంగా అభివృద్ధి చేశారు. అప్పుడు బౌద్ధులవల్లనే ఆయుర్వేదము నవయౌవనాకారం ధరించింది. బౌద్ధులవల్లనే ఆయుర్వేదము దేదీప్యమానముగా ప్రకాశించింది. తర్వాత మాత్రం దేశంలో జరుగుచున్న యుద్ధాల మూలముగాను, విదేశీయులయినవారు మహమ్మదీయుల క్రూర పరిపాలనా కారణముల వల్లను ఆయుర్వేదం క్షీణించింది.

ఆరోజులలో రాజులుకూడ ఆయుర్వేదాన్ని అమితంగా పోషిస్తూవుండేవారు అట్లుపోషించిచరిత్రప్రసిద్ధగన్న వారలలో "బింబిసారుడు" "అశోకుడు" "హర్షుడు" గుప్తవంశపు రాజుముఖ్యులు. అశోకుడు జీవదారలగు రోగగ్రస్తులకు చికిత్సకొరకు ధర్మౌషధాలయములు నెలకొల్పి వైద్యశిఖామణులచే వ్యాధిగ్రస్తులకు ఉచితంగా పథ్యపానములు కూడా యిచ్చి వైద్యం చేయిస్తూవుండేవాడు. భారతదేశములో ధర్మౌషధశాలలు మొట్టమొదట నెలకొల్పినది అశోకచక్రవర్తి. వీరిధర్మౌషధశాలలను "పాహియాన్" అనుచీనాయాత్రికుడు చూచి ప్రశంసించినాడు. అరోజులలో ఆయుర్వేద ఔషధాలయములు అభివృద్ధికి వచ్చినవి. ఆ కాలంలోఎక్కువరే ఇంజక్షన్ వైద్యము కూడ చేసేవారు. ఈరోజులలో ఎక్కువరే ఇంజక్షను వైద్యము ఆయుర్వేదపు అంతర్భాగముగనే ఉండంచే పాశ్చాత్య వైద్యశిఖామణులు పరిహసించవచ్చును. బింబిసారుని ఆస్థాన వైద్యుడయిన "జీవకుడు" ఎక్కువరే విధానము కనిపెట్టియేయున్నాడు. "భైషజ్య రాజము"ను మూలికయందీగుణవిశేషము కలదని గ్రహించగలిగిరి. దీన్నిబట్టి ఆయుర్వేదమెంత ప్రతిభావంత మయినదో మీకే తెల్లమవుతుంది. ఇలా ఎన్నివిషయాలు ఆయుర్వేదంలో లీనమయియున్నవో ప్రతివారు తెలుసుకొనుట ముఖ్యమయిన విషయమే.

ఇలాగే పూర్వము సూచీముఖ యంత్ర ప్రయోగముద్వారా ఔషధమును శరీరములోనికి పంపునట్లు బౌద్ధ సాహిత్యము చెప్పుచున్నది. ఒకానొక వైద్యుడు సర్వరోగములను బాగుగా తెలిసికొని చికిత్స చేయుచుండెడివాడు. ఏదోఒక మూలికా ప్రభావముచే పర్వతరాజము పైకి పోయి అందుగల మూలికను దెచ్చి రసం తీసి సూచీముఖము ద్వారా సిరలోనికి (ఇంట్రావీనస్) ప్రయోగింపగా ఆజాత్యంధునికి నేత్రముల దృష్టి అబ్బెను. దీనివలనప్రాచీనవైద్యమునందు సూచీముఖ ప్రయోగము కలదని నిశ్చయమైనది. ఆ కాలంలో ఆయుర్వేదపు ప్రతిభ ఎలాప్రకాశిస్తుండెడిదో ఈనాటి పాశ్చాత్యుల ఎక్సురే శస్త్రచికిత్స, ఇంజక్షనుల దగ్గరనుంచి అన్నీ ప్రాచీన వైద్యంలో ఉన్నాయనటలో అతిశయోక్తి లేదు. నేడు మన సంఖ్యాబలం కట్టుబాటైన మననడక కొందరికి వక్రమార్గంగా కన్పించవచ్చును. క్రమపద్ధతిలో జీవించేవారిని చూచి సహించలేని ఆందోళకులు మన సంస్థాలలో ప్రాచీన కాలం నుంచి వున్నారు. అందుకే మనకీగతి పట్టింది. విజ్ఞాన ప్రదమైన ఈ నవీన శాస్త్ర యుగంలో ప్రతివారికి ఆలోచించుకొనే శక్తి యున్నది. గనుక మనలో యేమైన లోపాలున్నా వక్రమార్గాలున్నా సరిదిద్దుకొనుటకు మన సమావేశాలలో ప్రయత్నించాలి. ఎవరంమనం యేమి చేసినా దేశక్షేమ దృష్ట్యా చేయాలి. అన్యతీరుల వైద్యాన్ని ఆమోదించుట మనకర్తవ్యం కాదు. క్రమక్రమంగా ఆవరించియున్న అన్యవైద్య వ్యామోహం తొలగించుకొనుటే మన కర్తవ్యం. ఇట్టి మహత్తర ఘనకార్యమును సాధించుటకు మనంనేడు ఆయుర్వేద ఇంజక్షను వైద్యాన్ని అభివృద్ధి చేయాలి. ప్రాచీన శస్త్ర, సూచీ విధానాన్ని పునరుద్ధరించుటకు పాటుపడాలి. అప్పుడే ప్రజారంజకమైన ఆయుర్వేదము మన దేశవైద్యమేనని ప్రజలు, ప్రభుత్వము గుర్తించును.

వేతనాలకీ, ఉత్పత్తికీ సంబంధం వుండాలి

ఉత్పత్తి వ్యవహార గోష్ఠిలో కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

"దేశంలో పరిశ్రమలకి సంబంధించినంతవరకూ ఉత్పత్తికి తగినట్లుగా వేతనాలు ఉండేట్లు చూడాలి. ఇలా చేస్తే ఒక వైపున కార్మికులకు ప్రోత్సాహం యిచ్చినట్లూ అవుతుంది; సంపద వృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుంది. మరొక ప్రక్కన పెట్టుబడికి, శ్రమ కాలానికీ తగిన రీతిగా దేశానికి ఆదాయం ఏర్పడుతుంది. ఇది జరిగితే తప్ప మన ప్రధాన సాంఘిక లక్ష్యం సిద్ధించదు" అన్నారు పరిశ్రమల వ్యవహారాల మంత్రి శ్రీ మనూభాయ్ షా. "ఉన్నత ఉత్పత్తికి సహకారం"—"ఉత్పత్తి ఫలితాల అనుభవం" అన్న యీ రెండు విషయాలు చర్చించడానికి జాతీయ ఉత్పత్తి సమితి ఏర్పాటు చేసిన రెండు రోజుల గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ తమ ప్రసంగంలో అలా అన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తి జరుగడమే లక్ష్యమను అంటూ పెట్టుబడికీ, శ్రామిక కాలానికీ ఒక వైపునా, కార్మికులకీ, సమాజానికీ మరొక వైపునా ప్రత్యక్షమైన, శాస్త్రయుక్తమైన సంబంధం ఏర్పడితేనేతప్ప దేశంలో అభివృద్ధిగాని, పెట్టుబడి సొమ్ముగాని శీఘ్రముగా చేకూరదన్నారు.

ఉత్పత్తి ఉద్యమంగురించి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక రంగంలో యీ విషయమై చాలా చైతన్యం కలిగిందనీ ఉత్పత్తి మెళుకువలు తెలుసుకుని ప్రస్తుతం వున్నటువంటి సాధనసంపత్తితోనే ఉత్పత్తి పెంచుకోడానికి పరిశ్రమల్లో తహతహ కనిపిస్తోందనీ అన్నారు. దేశం మొత్తంమీద సుమారు 2,500 పారిశ్రామిక యూనిట్ల సభ్యత్వంతో 40 స్థానిక ఉత్పత్తి సమితులు ఏర్పడడమే ఇందుకు తార్కాణం అన్నారు. జాతీయఉత్పత్తి సమితి ఆరంభించిన శిక్షణా కార్యక్రమాలపట్ల పరిశ్రమలు శ్రద్ధ చూపాయి. ఉత్పత్తికి సంబంధించిన అనేక సంస్థలూ, వ్యవస్థలు ఇందుకు తగినటువంటి కార్యక్రమాలు ఆరంభించాయి. కాని, ఉత్పత్తి మెళుకువలన్నీ పారిశ్రామికాగారాల్లో ప్రత్యక్షంగా అమలులోకి వచ్చి వాటి ఫలితాలు యిదమిత్థమని తేల్చి చెప్పడానికి ఇంకా చాలా కాలం పడుతుంది. పారిశ్రామికాగారాల్లో సంయుక్త సంప్రదింపులకి వ్యవస్థ యేర్పరచడానికి ఇంకా చాలా కృషి జరగాలి. కొంతకాలం క్రితం కార్మిక మంత్రిత్వశాఖ యేర్పరచిన జాయింటు మేనేజ్మెంటు కౌన్సిలు పారిశ్రామికాగారాల్లో ఏమి సాధించగలిగిందీ ఇంకా బుజువు కావల్సి వుంది. కార్మిక మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన క్రమశిక్షణాస్మృతి పరిశ్రమలలో వాతావరణాన్ని మెరుగు చేసిందన్నారు శ్రీ షా.

సరిహద్దు స్థావరాల సందర్శన

రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ రఘురామయ్యచే

న్యూఢిల్లీ, అక్టోబరు 8

అడ్వాన్స్ కాగ్రిల్ ప్రాంతాలలో ప్రస్తుతం పర్యటన జరుపుతున్న రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య సముద్రమట్టానికి 18 వేల అడుగుల ఎత్తునఉన్న సరిహద్దు స్థావరాలను సందర్శించారు. ఆయనవెంట కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ వున్నారు. భారతసరిహద్దులను కాపలికాస్తూన్న జవానులను ఆయన ప్రశంసించారు.

దేశ స్వాతంత్ర్యాన్నీ, ప్రాదేశిక సమైక్యతనూ సంరక్షించడంలో వారి మహత్తరకృషినిభారతప్రభుత్వమూ, ప్రజలూ హర్షిస్తున్నారని సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ రఘురామయ్య అన్నారు. వారి సేవను ప్రభుత్వం పూర్తిగా గుర్తించిందనీ, వారి ప్రయోజనాలనుప్రభుత్వంఎల్లప్పుడూ దృష్టిలో వుంచుకుంటుందనీ ఆయన చెప్పారు.

భారత సరిహద్దులను సంరక్షించడంలో జవానులు ప్రదర్శిస్తున్న అప్రమత్తత యావత్ప్రపంచమూ కొనియాడుతోందని మరో స్థావరంలో జవానులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ రఘురామయ్య అన్నారు. ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ ప్రసంగిస్తూ యావద్దేశమూ వారి వెనుక వుందనీ వారిని చూసి గర్వపడుతోందనీ అన్నారు.

మూడు ప్రాంతీయ కార్మిక సంస్థలు

మద్రాసు, కలకత్తా, కాన్పూరులలో స్థాపన

న్యూఢిల్లీ, అక్టోబర్ 9

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిధినుంచి లభించే సహాయంతో మద్రాసు, కలకత్తా, కాన్పూరులలో మూడు ప్రాంతీయ కార్మికపరిశోధనాసంస్థలు నెలకొల్పడానికి నిర్వహణ ఒప్పందాలపై న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ జాయింటు కార్యదర్శి శ్రీ యస్.సి. సేన్‌గుప్తా ఐ.పి.యస్. భారత ప్రభుత్వము తరఫునా, భారతదేశంలో ఐక్యరాజ్యసమితి సాంకేతిక సహాయ బోర్డు ప్రతినిధి శ్రీ దేవిడు బ్లికెన్‌స్టాఫ్ సమితి తరఫునా ప్రపంచకార్మిక సంస్థ తరఫున భారతదేశంలోని ప్రపంచ కార్మికసంస్థ ప్రాంతీయ శాఖ డైరెక్టరు శ్రీ వి. కె. ఆర్. మీనన్‌ల ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రపంచ కార్మికసంస్థల ప్రాజెక్టును నిర్వహిస్తుంది.

బొంబాయిలోని కేంద్ర కార్మిక సంస్థ నమూనాలో పరిమిత పరిధితో ఆప్రాంతీయ కేంద్రాలు నెలకొల్పబడతాయి. ఆ ప్రాంతీయ సంస్థలలో సత్వరపారిశ్రామికపురోభివృద్ధికృషికి సంబంధించిన కార్మికుల సమస్యలపై పరిశోధనలూ, ప్రభుత్వం, యజమాని పర్యిక సంస్థలకుచెందినవారికి శిక్షణా కానసాగించబడతాయి.

వాటికిగాను ఐక్యరాజ్య సమితి ప్రత్యేక నిధినుంచి మూడేళ్ళ గడువులో 350,000 డాలర్లు- యిస్తారు. అందులో 200,000 డాలర్లు సుమారు 9,60,000 రూపాయలు ప్రవీణులకూ, 150,000 డాలర్లు సుమారు 2,20,000 రూపాయలు పరికరాలకు వినియోగమవుతాయి. ఆ ప్రాజెక్టుకు భూమి, భవనాలు, ఫర్నిచరు, స్థానిక సిబ్బందీలకూ, ప్రవీణులకు స్థానిక సౌకర్యాల కల్పనకూ భారత ప్రభుత్వానికి 56,67,000 రూపాయలు ఖర్చవుతాయి.

బాలల చిత్రలేఖనం పోటీ

విజయవాడ, అక్టోబర్ 9

బాలల దినోత్సవ సందర్భమున (నవంబరు 14) చిత్రలేఖనం పోటీలు నిర్వహింపబడుచున్నవి. 16 సంవత్సరములలోపు బాలబాలికలెవ్వరైనను పాల్గొనవచ్చును. ప్రవేశరుసుం లేదు. వివరములకు 10 న.పై. పంపుచూ సెక్రటరీ, శ్రీ జగదీష్ గురుకుల విద్యాలయం, గవర్నరుపేట, విజయవాడ వారికి వ్రాయండి.

పశ్చిమ అస్సాంలో తిరుగుబాటు అణచివేత

ఖాట్మండు, అక్టోబర్ 9

పశ్చిమ నేపాల్ లోని ఖాంజంగ్ రాష్ట్రంలో పరిస్థితి ప్రస్తుతం అదుపులోనికి తేబడినది. ఖాజంగ్ రాజాకుమారుడు ఓమ్ జంగ్ ఎనమిది వారాల క్రితం నేపాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపి భారత దేశానికి పారిపోయాడు.

అస్సాం కల్లోలాల నష్టాలు

ముఖ్యమంత్రి చాలిహా వివరణ

షిల్లాంగ్, అక్టోబర్ 9

అస్సాంలో జులై నెలలో జరిగిన భాషా కల్లోలాలలో 40 మంది చనిపోయారనీ 52 వేల మందికి నష్టం వాటిల్లిందనీ 498 మంది అరెస్టయ్యారనీ నిన్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలా ప్రసాద్ చాలిహా తెలిపారు.

ఢిల్లీ రిజాలాల సహకార పారిశ్రామిక సంస్థ సమావేశంలో సభ్యులు తమ సమస్యల్ని చర్చించుకుంటున్నారు. ఈ సంస్థలో 432 గురు సభ్యులున్నారు, సంస్థకు 158 సైకిల్ రిజాలు, 15 స్కూటర్ రిజాలు మరో 40వేల వాటా మూలధనం ఉంది.

సహకారవ్యవసాయం

తృతీయప్రణాళికాకాలంలో సహకార వ్యవసాయాభివృద్ధికి రాష్ట్రాలు రూపొందించే కార్యక్రమాలుగాక 3,200 సహకారవ్యవసాయ నమూనా ప్రాజెక్టులను అమలుజరపాలని జాతీయాభివృద్ధి మండలి యిటీవల నిర్ణయించింది.

సహకారవ్యవసాయపురోభివృద్ధికి ఆవిధంగా పునాదినేసి వచ్చే 10ఏళ్ళలో పెచ్చుమొత్తం వ్యవసాయ భూమిని సహకారపద్ధతులలో సేద్యం చేయడానికి అవకాశం కల్పించడమే పైనిర్ణయంయొక్క లక్ష్యం.

వ్యవసాయసహకారసంఘాల వ్యవస్థీకరణ సందర్భంలో బలవంతం పనికిరాదని ఆమండలి పునరుద్ఘాటించింది.

భారతదేశంలో యిప్పటికి సహకార సంయుక్త, సమష్టి వ్యవసాయ సంఘాలు దాదాపు 1400 దాకా వున్నాయి. అందులో 1100సంఘాలు పనిప్రారంభించాయి,

ఆసంఘాల మొత్తం సభ్యత్వం 39,075. ఆసభ్యులలో సుమారు 25,000 మంది వ్యవసాయక్షేత్రాలలోనే పనిచేస్తున్నారు. వారు సాగుచేస్తున్న భూమిమొత్తం 3లక్షల ఎకరాలు.

వ్యవస్థీకృత సంఘాలుగాక వ్యవసాయరంగంలో సంప్రదాయసిద్ధమైన అనేక సహకారపద్ధతులు అమలులో వున్నాయి.

గుజరాత్‌లోని దాంగ్ జిల్లావంటి ఆదిమవాసుల ప్రాంతంలోనూ, ఈశాన్యసరిహద్దు ప్రాంతంలోనూ ఉమ్మడివ్యవసాయం, ఫలసాయాన్ని పంచుకోడం సర్వసాధారణమైనది.

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలోని కొన్నిప్రాంతాలలోనూ, మహారాష్ట్రంలోని విదర్భప్రాంతంలోనూ భూములులేని కొందరు ఉమ్మడి ప్రాతిపదికపై వ్యవసాయం చేయడంకద్దు.

మహారాష్ట్రంలోనూ కొల్లాపూర్ ప్రాంతంలో ఉమ్మడిగా చెరుకుపంట పండించడం దీర్ఘకాలంగా వున్నది. కొంతమంది కలిసి తమభూములను కాయకష్టాన్ని, పరికరాలను జోడించి సమష్టిగా కృషిచేసి ఫలసాయాన్ని పంచుకుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో సంయుక్తవ్యవసాయం సంప్రదాయసిద్ధమైన పద్ధతులలో కొనసాగుతున్నది.

భూదానోద్యమంక్రింద గ్రామదాన్ క్రింద యిచ్చిన అనేక పల్లెటూళ్లలో సంయుక్తవ్యవసాయం ప్రవేశపెట్టబడింది. వ్యవసాయంతోసహా అగ్రామంలో అభివృద్ధికృషికి గ్రామప్రజలంతా బాధ్యులన్నమాట.

పూర్వపు సామ్రాజ్య వ్యవసాయ పరిశోధనా మండలి సలహాసంఘం 1944లో వ్యవసాయం పశుసంపదభివృద్ధిని గురించి వినతిపత్రంలో సహకారపద్ధతి వ్యవసాయరంగానికికూడా విస్తరింపచేయాలనివాక్కాణించబడింది

ప్రముఖ పారిశ్రామిక వేత్తలు 1944లో రూపొందించిన ఆర్థిక అభివృద్ధి ప్రణాళిక బొంబాయి ప్రణాళికలో భారతదేశంలోని చిన్నవ్యవసాయ ఖండాల సమస్యాపరిష్కారానికి సహకారవ్యవసాయం ఒక్కటే పరిష్కారమార్గమని పేర్కొన్నారు.

సహకార వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడానికి కొద్దోగొప్పో బలవంతం కూడా అవసరమని బొంబాయిప్రణాళిక హెచ్చరించింది.

వ్యవసాయోత్పత్తి పెంపుదలకు సహకార వ్యవసాయం సాధనమని 1945లో సహకార ప్లానింగ్ సంఘం తమనివేదికలో సూచించింది.

వ్యవసాయోత్పత్తులను అభివృద్ధి చేసి, చిన్నతరహా, మధ్యరకం రైతుల పరిస్థితులను మెరుగుపరచడానికి సహకార వ్యవసాయానికి ప్రాధాన్యం వుండాలని ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలో పేర్కొనబడింది.

భారతదేశంలో యిప్పటివరకూ పనిచేస్తున్న సహకారవ్యవసాయ సంఘాలు వ్యవసాయాభివృద్ధి సంఘాలుగా ఏర్పాటుచేయబడ్డాయి. అవి బహుళ ప్రయోజనకర సంఘాలు, సేవా సహకారసంఘాలు, కౌలుదార్ల వ్యవసాయ సంఘాలను పోలివున్నాయి. ఆసంఘాలలోనిసభ్యులు విడివిడి ఖండాలనూ ప్రణాళికాబద్ధంగా సాగుచేస్తారు. సంయుక్తవ్యవసాయసంఘాల సభ్యులకు ఎవరిభూమిపై యాజమాన్యపు హక్కు వారికేవుంచుకుని అన్ని ఖండాలనూ సంయుక్తంగా వ్యవసాయం చేస్తారు. సమష్టి వ్యవసాయ సంఘాలు భూములు, ఉత్పత్తిసాధనాలు కలిగివుండి ఉమ్మడి వ్యవసాయాని నిర్వహిస్తాయి.

చైనా సభ్యత్వ సమస్య:

సమితిలో సారధ్య సంఘ సిఫారసు గెలుపు

రెండు నేపాల్ సవరణలు, ఒక గినియా సవరణలకు ఓటమి

న్యూయార్క్, అక్టో 9

ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వ సమస్యను అజెండాలో చేర్చరాదని సమితి సారధ్య సంఘం కావించిన సిఫారసును గత రాత్రి సమితి ఆమోదించింది. ఓటింగ్‌లో సారధ్య సంఘం సిఫార్సుకు అనుకూలముగా 42 ఓట్లు ప్రతికూలముగా 4ఓట్లువచ్చాయి; కాంగోతో సహా 22 దేశాలు హాజరు కాలేదు.

చైనా సభ్యత్వ సమస్యపై సారధ్య సంఘం సిఫార్సులో "తోసిపుచ్చాలి" అనే పదానికి బదులు "ఆమోదించాలి" అనే పదాన్ని సవరిస్తూ నేపాల్ తెచ్చిన తీర్మానం అంతకు మునుపు ఓడింపబడింది. నేపాల్ సవరణకు అనుకూలముగా 32 మంది ఓటుచేస్తే ప్రతికూలముగా 38 మంది ఓటుచేశారు; 26 దేశాలు ఓటు చేయలేదు; ఒక దేశం హాజరు కాలేదు.

అసలు చైనా సభ్యత్వ సమస్యను యీ 15వ సమితి సమావేశంలోనే ఎటో ఒక పద్ధతిన తేల్చివేయాలని కోరుతూ గినియా తెచ్చిన సవరణను కూడా సమితి తోసివేసింది. ఇందుకు అనుకూలముగా 34, ప్రతికూలముగా 42ఓట్లు రాగా 22 దేశాలుఓటు చేయలేదు, ఒక దేశం హాజరు కాలేదు.

సారధ్య సంఘం సిఫార్సును యీ 15వ సెషన్‌లో పరిశీలించరాదంటూ నేపాల్ మళ్ళీ తెచ్చిన ఒక ప్రతిపాదన కూడా ఓడిపోయింది. అనుకూలముగా34, ప్రతికూలముగా40 ఓట్లు రాగా 24 దేశాలు ఓటు చేయలేదు. ఒక దేశం హాజరు కాలేదు.

పాకిస్థాన్‌లో ఒకసంస్థాధీశుని అరెస్టు

రావల్పిండి, అక్టో 9

పాకిస్థాన్ వాయవ్య సరిహద్దులోని దిర్ సంస్థానపు పరిపాలకుడు ఆతని కుమారుడు అరెస్టు చేయబడినాడని పాక్ విదేశాంగమంత్రి తెలిపాడు. దిర్ సంస్థానం అఫ్గానిస్థాన్ సరిహద్దున ఉన్నది.

యు.పి. లో కుంభవృష్టికి 16 మంది మృతి

లక్నో, అక్టో 9

ఈ నెల మొదటి వారంలో యు. పి. లో కురిసిన కుంభవృష్టుల ఫలితంగా ఇండ్లు కూలి నాగ్లుజిల్లాల్లో మొత్తం 16 మంది చనిపోయారు.

శ్రీ సంజీవయ్య నాయకత్వంలో విశ్వాసం

పు॥గో॥జిల్లా వెనుకబడిన జాతుల సంఘ నాయకులప్రకటన

తణుకు, అక్టో 9

స్థానిక కర్ణాలసత్రం ఆవరణములో పు॥గో॥జిల్లా వెనుకబడినజాతుల కార్యకర్తల సమావేశం యీనెల 6వతేదీన జరిగింది.

శ్రీ సంజీవయ్య హరిజన కులము నుండి ఉద్భవించినను, తరాలుగా వెనుకబడియున్న పతితజనసంఘముల కన్నింటికి ఉత్తమవాయకులనీ ఆయన నాయకత్వాన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్నివిధముల తన రాగద్వేషలనీ కేవలం కులతత్వంతోను, అధికార వాంఛతోను, ప్రాంతీయాభిమానంతోను, వారందరు కాంగ్రెస్ నాయకులుచేయుచున్న కృత్రిమ కార్యకలాపాలు యావత్తు హరిజన, వెనుకబడిన జాతులప్రజలను కలవరపర్చుచున్నట్టినగనే యున్నవనీ, మాటికి 86మంది జనాభా కలిగియున్న యీ పేదలప్రతినిధిని దించి, వారేలాగు గద్దెనెక్కగలరో చూడగలమనీ, శ్రీ గూడూరి గంగన్న అధ్యక్షతను జరిగిన యీ సమావేశంఅభిప్రాయపడింది. ప్రముఖ ప్రజాసేవకులు- వెనుకబడిన జాతుల సంఘనాయకులు శ్రీ పిల్లి నర్సన్న యీసమావేశాన్ని ప్రారంభించారు.

శ్రీ గ

6 వ సంయుక్తవారం
అశ్వరాజ్ వారి
దీపావళి
(నరకాసుర వధ)

తా॥ ఎన్. టి. రామారావు, ఎస్.వి. రంగారావు, సావిత్రి.

సాగర్- హైద్రాబాదు
చిత్రా- సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 6-00, 9-30.
మరియు లక్ష్మి- వరంగల్
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) —పూర్ణా విడుదల.

ప్రేమ, త్యాగముల అద్భుతముగా చిత్రించిన మహత్తర కథావస్తువు!
కె. ఆసిఫ్స్
మొగల్-ఎ-ఆజం
సంగీతం: నౌషాద్.

10 వ సంయుక్త వారం
ప్యాలెస్ హైద్రాబాదు — నేడు 3 ఆటలు: 6-00, 6-30 మరియు 9-45 గం॥
ప్యారడైజ్ సికింద్రాబాదు — నేడు 2 ఆటలు: 6-30 మరియు 9-45 గం॥
గమనిక:- ప్యారడైజ్ టాకీసు, సికింద్రాబాద్‌లో స్త్రీలకు ప్రత్యేక యేర్పాటులు గలవు.
(Bahar) —జెమిని విడుదల.

14 వ సంయుక్త వారము
శ్రీ ప్రొడక్షన్ వారి: అభిమానమ్
తా: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, చలమ్, సావిత్రి, కన్నాంబ, కృష్ణకుమారి.
3 రోజులు మాత్రమే! కమల్- హైద్రాబాదు.
నేడే చూడండి: శ్రీశాయ్ టాకీస్- బొల్లారం
ఆటలు: 6-00, 9-30 గం॥
మరియు భారత్- కరీంనగర్.
(Nima) —రాజశ్రీ విడుదల.

ఇంపైన 9 వ సంయుక్త వారము
జోహార్ ఫిల్ము
బేవఖూఫ్
తా: కిషోర్‌కుమార్, మాలాసిన్హా, ప్రాణ్, ఐ.ఎస్. జోహార్,
దిల్‌షాద్ హైద్రాబాద్. ఆటలు: 3-00, 6-15, 9-30
లిబర్టి హైద్రాబాద్. ఆటలు: 6-15, 9-30.
మినర్వా సికింద్రాబాద్.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
(Trupix) శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి
సిటాడల్స్
ముగ్గురు వీరులు
(తెలుగు)
దర్శకత్వం; జోషిఫ్ తిలక్ (జూనియర్)
సంగీతం: టి. ఆర్. పాప
అలంకార్- సికింద్రాబాదు
Nima) ఆటలు: 6-0 మరియు 9-30

గ్రామ సీమలలో సాంస్కృతిక, వైద్య సౌకర్యాలు

బల్గేరియాలో సాధించిన విశేషాలు

న్యూఢిల్లీ, అక్టో 9

బల్గేరియా గ్రామ సీమలలో గత 16 ఏళ్ళలోనూ సాంస్కృతిక, వైద్య సౌకర్యాలను కల్పించడంలో ఘనవిజయాలు సాధించబడినాయి సినిమాలు రైతుల జీవితంలో ప్రధానపాత్రనిర్వహిస్తున్నాయి. 1939 లో గ్రామాలలో 82 సినిమాలు మాత్రమే ఉండేవి. 1959 నాటికి వాటిసంఖ్య 1178 అయినది. ఈవిధంగా ప్రజా పరిపాలనలో సినిమా మందిరాల సంఖ్య 36 రెట్లు పెరిగింది. 1959 అంతానికి స్వంత రేడియో స్పీకర్‌లు కలిగిన గ్రామాలు 1793 అయాయి. రేడియో సెట్లసంఖ్య 942.808 అయింది.

ప్రజా పరిపాలనలో గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల అభివృద్ధివట్ల చాలా శ్రద్ధ వహించడం జరిగింది. వైద్య సంస్థల సంఖ్య బాగా పెరిగింది. బల్గేరియాలో వైద్య సహాయం ఉచితం. 1939 లో నాలుగు గ్రామీణ ఆస్పత్రులుండేవి. వాటిలో 75మంచాలుండేవి. అలాంటివి 1959లో ఆస్పత్రులసంఖ్య 276 (69 రెట్ల పెరుగుదల) మంచాల సంఖ్య 4790 (పెరుగుదల 64 రెట్లు) అయింది.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
మంగళవారం, అక్టోబర్ 11

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం- వా, 8-15 హిం-వా, 8-30 ప్రభావతి ముప్రిఫ్: ఖయాల్ దేశి 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము ముట్నూరి కృష్ణారావుగారి చెణుకులు వింతలు - విశేషాలు సినిగీతి 1-00ప్రభావతీముప్రిఫ్:ఖయాల్ గౌడ్ సారంగ్ 1-30 వార్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె- వా, 2-00 శంకరరావ్ విజాపూర్‌కర్: వేణువు. 2-10 ఉ. వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు 7-00 తె- వా, 7-15 మరాటీ శ్రోతలకు సుగమ్ సంగీత్, 7-30 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము, (ఉర్దూ) 8-00 శ్రోతలుకోరిన పాటలు, 8-30 ప్రభావతీ ముప్రిఫ్: ఖయాల్ భాగేశ్రీ 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 మంచి మనసుకు మంచి రోజులు రేడియోసంకీర్తనశబ్దచిత్రము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె, 2-10 వయొలిన్ నిలయవిద్వాంసుడు, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4 15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామస్థులరేడియోగోష్ఠి: ప్రత్యుత్తర వేదిక: ఉల్లిగడ్డ పంట ఉల్లిలో వున్న రకాలు ప్రసంగము, పెంచేవిధానము ప్రసంగము నిర్ణయ నివేదిక జానపద గేయాలు ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 వయొలిన్: నిలయ విద్వాంసురు, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 నాదస్వరం, టి. ఎన్. రాజరత్నంపిళ్ళై, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

* విజయవాడ *

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము ప్రసార విశేషాలు, జాతిపిత - పైడిపాటిరచన 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 టి. కేశవులు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము- (హైద్రాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం, స్త్రీల కార్యక్రమము చెలి శివరామారావు గేయం, ఆర్. కనకవల్లి, మీరు చదివారా?: జేన్ ఐర్ (చార్లెట్ బ్రాంటీ) ప్రసంగము, సి. రత్నావళి శ్రోతల ఉత్తరాలు శ్రోతలు కోరిన మంగళం. 1-30 డి. కె. పట్టమ్మాళ్, 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

3-30 వీణ: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్‌నుండి రిలే) 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని: స్వీయ కవిత: పైడిపాటి సుబ్బరామశాస్త్రి, సి. వి. సుబ్బన్న 7-45 బొమ్మరిల్లు పాటలు: 8-00 టి. కేశవులు: వయొలిన్ 8-30 కల్పలత - శ్రోతలు కోరినపాటలు, 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇలుప్పూర్ పొన్నుస్వామిపిళ్ళై కృతులు: ఓలేటి వెంకటేశ్వర్లు, 9-30 మంచి మనసుకు మంచిరోజులు, రేడియో సంకీర్తనశబ్దచిత్రం (హైదరాబాద్ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పాకిస్తాన్ నుండి జవుళి సామగ్రి దిగుమతి

న్యూఢిల్లీ, అక్టో 9

పాకిస్తాన్ నుండి రెండు లక్షల రేళ్ళ జవుళి సామగ్రి దిగుమతికి భారత ప్రభుత్వం త్వరలో అనుమతివ్వగలదు.

గోలకొండ గ్రంథాలయము

ఆత్మార్పణ:-

రచన: చలం, ప్రజలకు ప్రజా ప్రచురణలు పవర్ పేట, ఏలూరు అని వ్రాయాలి. 163 పేజీలు. వెల రు. 2- 50 న. పై.

ఇందులో ఆత్మార్పణ, ఈలోకం, పతివ్రత, 1961, హిందూ- ముసల్మాన్ అనే ఐదు కథలున్నవి.

"ఆత్మార్పణ"లో ఒక కాలేజీలో ఒకేసారి ఇంటర్ చదువుకొన్నసుమారు 100 మంది మిత్రులు ప్రతి ఏడూ డిసెంబర్ నెలలో కలుసుకొని కొద్ది రోజులపాటు వినోద కాలక్షేపం చేస్తుంటారు. వారిలో జడ్జీ, కలక్టర్ నుండి ప్లీడర్ గుమాస్తావరకూ అన్ని తరహాలవారూ ఉంటారు. ఈ ఏడు వారు ముఖ్యముగా తమక్లాస్ మేట్ ధనికుడు, దేశభక్తుడు, విజ్ఞుడు అయిన శ్రీధర్ గురించిప్రస్తావిస్తారు. శ్రీధర్ తన పట్టణానికి మునిసిపల్ చైర్మన్‌గా ఎన్నికయ్యి లేడీ కౌన్సిలర్ మధురమ్మపై "విచిత్ర ప్రేమ" జనించి ఆమెతో లేచిపోతాడు. అతనికీ భార్యా పిల్లలూ, ఆమెకూ భర్తా, పిల్లలూ ఉంటారుకూడ.

మిత్రబృందంలోని వారు అతనిని గురించి తలో విధంగా చెబుతారు. శ్రీధర్, మధురం అమలాపురం సమీపాన బోటు నడుపుతూ పల్లెవారిపలె జీవిస్తున్నారనీ, తాను మాట్లాడాననీ రెడ్డిఅంటాడు. కాదు, అతను మధురంతో సహా గంగాతీరాన గల పాంచజన్య పురంలోని ఒక వైష్ణవ భక్తుల ఆశ్రమంలో ఉన్నాడనీ తాను వారితోనూ, స్వాముల వారితోనూ సుదీర్ఘంగా మాట్లాడి వచ్చాననీ కొసరావు చెప్పాడు. ఏమయినా అతడు యీ ప్రపంచాన్ని మరచిపోయి మధురంతో ప్రశాంతంగా ఉన్నాడని యిరువురూ చెప్పారు.

"ఈలోకం" కథలో జయలక్ష్మి అనే సంసారస్త్రీ, ఆమె విచిత్ర మనస్తత్వం రోజూ పోట్లాటలు నాన్న ఆమెను విడువలేనివాని మనస్తత్వం చిత్రించబడినవి ఇందులో వేడుకుప్పలు అందులో పురుగుల ప్రపంచం గురించికూడ చలంవర్ణనలు చేశాడు.

"పతివ్రత"కథలో అతను ప్రేమించే భార్య సుశీల తను శక్తిమంతుడయినా మరికొందరితో వ్యభిచరిస్తుంటుంది. అడిగినా కారణం చెప్పదు. ఎన్నికొట్టినా ఫలితం శూన్యం. ఒకరోజు ఇంట్లోనుంచి గెంటివేస్తాడు. ఆమె ఒక వర్తకునితో లేచిపోతుంది. ఈలోగా దుర్గ అనే కాలేజీ యువతితో యితనికి పరిచయం అవుతుంది. అయినా సుశీల ఉత్తరంచూసి ఆమె దగ్గరకు వెడుతాడు. ఆమె కొత్తప్రియుడేమీలభ్యంతరం చెప్పడు. ఆమె అసలే అడ్డు చెప్పదు. విచిత్ర మనస్తత్వాలు!

అలాగే 1961, హిందూ ముసల్మాన్ అనేకథలూ చాల తమాషాగా ఉన్నాయ్.

చలానికి బయటి ప్రపంచం వాస్తవికతతో నిమిత్తం లేదా అనిపిస్తుంది. అతని పాత్రలు చాలవరకూ విచిత్రమయినవి. సాధారణ వ్యవహారాలకు సంబంధంలేనివీ. కొందరుకవులూకథకులూ అవాస్తవికమైనవి వ్రాస్తుంటారని చలంభావం. ఉదాహరణకు "ఆత్మార్పణ" కథలో ఒకచోట యీ సంభాషణ ఉంటుంది.

మామూలు కథకులు వ్రాసే ఒక కథలో "ఓ అబ్బాయి ఉంటాడు. అతనిచేతి ప్రక్కనే గోడకి కిటికీ, ఆ యింటికి ఎదురుగా ఉన్న యింటికి ఈ కిటికీకి ఎదురుగా ఓకిటికీ ఉంటుంది",

"నేనెక్కడా చూడలేదే అట్లా ఉండటం",

"పిళ్ళ కథలలో వుంటుంది".

"అదేమన్నా కిటికీలకథా"?

"ఆ కిటికీ వెనక ఓ అమ్మాయి వుంటుంది. యౌవనవతి".

"ఎందుకు వుంటుంది? పెళ్లిచేసుకొని పోదా?" ఇంట్లో పనులు వుండవా?".

"ఏమో! ఆరాసే వాడిని అడుగు. పైగా ఆకిటికీలోకి తల దువ్వుకుంటూ చూస్తుంది".

"అంత రోడ్డూ కుక్కలూ, బళ్ళు, అన్నీ ఉండగా ఎదుటికిటికీ కేసే ఎందుకు చూస్తుంటేం?"

ఇలా మామూలు కథకులపైవిసర్లు! కాని తనకథలు, తనపాత్రలు ఎలా ఉంటాయో ఆలోచించడేమో?.

చలందృష్టికి సంఘంలోని వ్యభిచారమే యెక్కువగా కనిపిస్తుంది. పని మనుష్యులంతా యిలాంటివారే!

ఏమయినా చలం పాత్రలకు హృదయాలు మాత్రం ఉంటాయి- బుర్రలు లేకపోయినా. చలం రచనలు చాల మందికి చదవాలని ఉంటుంది- అతని అభిప్రాయాలతో ఏకీభవించకపోయినా.

కారణం? చలంలో సృజనాత్మక రచనాశక్తి ద్యోతకమవుతుంది. సంఘటనల్ని యింతచక్కగా, రమ్యంగా వర్ణించే వారు చాల అరుదు.

అనసూయ:-

ఇది చలంరచనే, ప్రజాప్రచురణలు (ఏలూరు) వారిదే. 135 పేజీలు, రెండురూపాయలు.

ఇందులో ఆరు కథలున్నాయి.

"అనసూయ"లో బాలవితంతువు అనసూయకు పుట్టింట్లో యౌవనప్రాయంలో ఉండగా వైద్యానికని వచ్చే డాక్టర్ ప్రకాశరావు తటస్థపడతాడు ముసలివారయిన అత్తమామలు వారింటికి తనని తీసుకొని వెడితే- ట్రాన్సఫర్ అయివచ్చి- ఆ డాక్టరే పత్యక్షమవుతాడు. తరచు అతనితో ఏకాంతంగా మాట్లాడుతుంటుంది. తానులేకపోతే బ్రతకలేనని అతడంటాడు. కాని అతనితో కెళ్ళి తీర్చడానికి ముందే ఒప్పుకోదు. ఈలోగా ఆమె ఒక అబ్బాయిని పెంచుకుంటుంది. ఆ అబ్బాయి, యితరులు తనకు డాక్టరుతో సంబంధం ఉందనిగోలచేస్తుంటారు. యింతలో ఆమెకు తలవెంట్రుకలు తీయాలనే నిర్ణయం జరుగుతుంది. ఈ సమయంలో డాక్టర్ సహాయాన్ని అర్థించడానికి వెడుతుంది. ఈ అవకాశాన్ని డాక్టరు బాగా వినియోగించుకొని ఆమెను అనుభవిస్తాడు. ఇదితెలిసి చాలకాలముగా తనకోసంపరితపిస్తున్న మేనమామ డాక్టరుకు తీసిపోయానా? అని ఆమెమీద పడతాడు. ఇదంతా భరించలేక ఆసుపత్రిలో ఉన్నడాక్టర్ దగ్గరకు ఒకరాత్రి పోతుంది. ఆమెను వేరదీయడానికి అతను నిరాకరించడంతో ఆత్మహత్య చేసుకొంటుంది.

"వేదాంతం" కథలో ఆత్మహత్య చేసుకొన్న ఒక ఒవర్సీర్ భార్య విచిత్ర మనస్తత్వం చిత్రించబడింది. ఆమెకు శృంగారము లేదు! తాను కావాలని ఎవరయినా అంటే అడ్డుచెప్పదు!!

"వాణి- ఏప్టడీ"లో భర్త పోయిన వాణి ఎంతకట్టుదిట్టాలలోఉంచబడినా యవ్వనపు పొంగులో ఇకనిలవలేక ఒక నటునితో లేచిపోతుంది కాని అతడు చివరకు మోసముచేసి పోవడముతో యింటికితిరిగివచ్చి పక్కగదిలోఅన్నా వదినెల "ఆనందం" చూసి దుఃఖిస్తుంది.

"ముక్తిమార్గం"లో ఒక యోగి ముక్తిమార్గానికి చేసిన ఉపదేశం ఉంటుంది.

ఎరికలమ్మ, నేనేం చేశాను అనే మరో రెండుచక్కని కథలు కూడ యిందులో ఉన్నవి.

చలం పాత్రలు ఒకోసారి వాస్తవికముగా కనిపించినా ఆదర్శరహితంగా ఉంటాయి. అయితే మామూలుగా చలం పేర్కొనే కొన్ని వాక్యాలు మణిపూసలలా ఉంటాయి. ఉదాహరణకు ఈ పుస్తకం నుంచి:

"స్వలాభం లేకుండా జరిగే సహాయం లోకంలో ఎంతఅరుదో- ముఖ్యముగా పురుషులనుంచి స్త్రీలకి".

"నీతివేత్తలు మనుషులకు- ముఖ్యముగా స్త్రీలకు- శరీరంవుందని మరచిపోతారు".

"వ్యభిచారాలలోకి వైరాగ్యాల లోకి కూడ బలవంతాన మనుష్యుల్ని నెట్టేది అవ్వులే".

ఈ పుస్తకాలకూ, చలం అరుణాచలం వెళ్ళకపూర్వం వ్రాసిన పుస్తకాలకూ ఎక్కువతేడా కనిపించదు. చలం ఒకోసారి వాడే ఇంగ్లీషు మాటలు బహుళా అతనికిమాత్రమేఅర్థమవుతాయేమో! ఏమయినా చలం పుస్తకాలకున్నంత ప్రత్యేకత తెలుగుదేశంలో మరొక రచయిత పుస్తకాలకుండదు.

చలం సాహిత్యాన్ని యీ విధంగా ప్రచురిస్తూ సాహితీ సేవచేస్తున్న ప్రజాప్రచురణలవారు అభినందనీయులు. వారు యిదేవిధంగా తమ కృషిని కొనసాగిస్తారని ఆశిస్తున్నాం.

హృదయశ్రుతి:

కవితాసంపుటి. రచన: కొమర్రాజు వినాయకరావు. ప్రతులు లభించుచోటు: రచయిత పేర-పబ్లిషర్, దుర్గా అగ్రహారం, బకింగ్‌హాంపేట పి. ఓ, విజయవాడ-2. 80 పేజీలు వెల రూపాయి.

రచయిత 1928 నుండి 48 వరకు వ్రాసిన ఆయాఖండికల్ని యీ గ్రంథములో పొందుపరిచారు. ఈ ఖండికలు వ్రాసిన సమయము కొంత భావకవిత్వ యుగానికి మరికొంత అభ్యుదయ కవిత్వ యుగానికి సంబంధించినదే అయినప్పటికీ యిందులోని ఖండికలేవీకూడా అభ్యుదయ యుగానికి ప్రాతినిధ్యము వహించడము లేదు. మొత్తము 55 ఖండికల్లోనూ ఒకటి రెండు దేశభక్తి ప్రబోధాలు, మరో రెండు మూడు ప్రకృతి వర్ణనములు పోతే మిగిలినవన్నీ ప్రేమనుగానము చేసినవే. బౌద్ధగాథలాధారముగా రెండు రచనలుకూడా ఉన్నాయి. అభ్యుదయోన్మేష కర్తగానే వినాయకరావుగార్ని ఎరిగిన వారికి యీ రీతి ప్రేమగానాల కర్తలుకూడా వీరేనని తెలుసుకోడము ఒక చారిత్రక విషయమేగాక కుతూహల జనకం కూడా కాగలదు. ఇందులోని గీతములు, గేయములుకూడా ధారాశుద్ధి కలిగి భావకవిత్వ యుగంనాటి ఒకరీతి శైలిని విస్పష్టంగా పోషించాయి. భావబలత, విప్రలంభలతకు పేరుగన్న భావకవిత్వ సంపూర్ణ ఛాయలున్న యీ గ్రంథమునుండి మచ్చుకు ఒకటి-

ఊహకందని భావన లుద్భవిల్లె
భావనాతీత మౌ నసుభవముకల్గె
నే సురుచిరాంగి ప్రణయదృగీప్సకలన,
నామె శ్రుతి జేయ నా హృదయ ముమ్మలింటి.

వ్యాస మంజరి:

వ్యాస సంపుటి. రచన: విద్వాన్ కె. సంజీవరాయశర్మ, 81, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు-1. 80 పేజీలు, వెల రూపాయి.

విద్యార్థులకు వ్యాస రచనా వ్యాసంగంలో ఇతోధిక మార్గదర్శకత్వాన్ని ఉద్దేశిస్తూ వివిధ విషయాలపై యీ పుస్తకములో 30 వ్యాసాల్ని రచయిత సంపుటీకరించారు. వ్యాసరచనలో పాటింపవలసిన నియమములు, పాటింపనగు విరామ చిహ్నములు, లేఖారచన విధానములను విద్యార్థులకు యీ గ్రంథం కరతలా మలకం చేస్తుంది.

ఇందులో రచయిత వ్రాసిన వ్యాసములు విషయ బాహుళ్యము విషయ ప్రాధాన్యము కలిగి విద్యార్థులకు చాల ఉపయుక్తములుగా ఉన్నాయనడము నిస్సందేహం.

ఆంధ్రా బెతాయింప్ టైలరింగ్ పుస్తకము:

రచయిత: గోగినేని పున్నారావు చౌదరి, మోపర్రు, తెనాలి తాలూకా 120 పేజీల బౌండు వెల రు. 3-50..

ఇందులో వివిధ కొలతలతోలాల్చీ ఫుల్ హాండ్ షర్టు, బ్రౌజర్, ఆఫ్, హ్యాండ్ షర్టు, ఆఫ్ హ్యాండ్ లాల్చీ, నిక్కర్, జాకెట్, గౌను, గాడుగుగుడ్డ, బుష్‌కోటు, వైస్టుకోట్, బ్లాక్ షర్టు మున్నగు అనేకదుస్తులకు వస్త్రం కత్తిరించుకొనే పద్ధతులు సచిత్రముగా వివరించబడ్డాయి. ఇంట్లో సూయింగ్ మిషన్ ఉన్నట్లయితే ఇంటిల్లి పాదికి దుస్తులు తయారు చేసుకోడానికి యీ పుస్తకము తప్పకుండా ఉపయోగపడుతుంది.

చిత్రసీమ

'అపూర్ సన్సార్' చిత్రం: న్యూయార్క్ ప్రేక్షకుల ప్రశంసలు

సత్యజిత్ రాయ్ నిర్మించిన "అపూర్ సన్సార్" చిత్రం న్యూయార్క్‌లో తొలిసారి చూచినమీదట దానిని "అమోఘం" "గంభీరం" "యథార్థం"వంటి మాటలతో ప్రేక్షకులు కొనియాడారు.

శ్రీ రాయ్ ఒకేకథను వరుసగా మూడుచిత్రాలుగా నిర్మించారు. వాటిలో కట్టకడపటిదయిన "అపూర్ సన్సార్"ను అమెరికాలో తొలిసారిగా "వరల్డు ఆఫ్ అపూ" పేరున సోమవారంరాత్రి ఫిల్ము ఎవెన్యూ సినిమాలో ప్రదర్శించారు. థియేటర్‌లో ప్రతిసీట్ నిండిపోవటంచేత 12మంది ప్రేక్షకులు నిలుచునే చూడవలసి వచ్చింది. మొత్తం 250మందికిపైగా ఆచిత్రాన్ని తిలకించారు.

సమితి శిశుసంక్షేమనిధి (యూనిసెఫ్)వారు ఆప్రత్యేకప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసంస్థ నూతనంగా తయారుచేసిన కార్టూన్ చిత్రం "చిల్డ్రెన్ ఆఫ్ ది సన్" తొలుదొల్లగా ప్రదర్శింపబడింది. అకాడమీ బహుమాన గృహీత బోహుబ్లీ నిర్మించిన ఆచిత్రం సమితి సహాయసంస్థనుగురించి తెలియచేస్తుంది.

"అపూర్ సంన్సార్" అమెరికన్ ప్రేక్షకుల హృదయాలను కలచివైచినట్లు తాను విశ్వసిస్తున్నానని న్యూయార్క్‌లో భారత కాన్సుల్-జనరల్ ఎస్. కె. రాయ్ తెలియజేశారు. ప్రేక్షకులందరూ ఎంతో సానుభూతితో ఆచిత్రాలన్ని తిలకించారనీ అది నిరాడంబరంగానూ, నిష్కళంకంగానూ ఉన్నదని ఆయనఅన్నారు.

ఆచలనచిత్రాన్ని ప్రేక్షకులకు పరిచయంచేస్తూ సౌందర్యాన్ని, కళను తాను ఊహించినరీతిగా వెండితెరకు ఎక్కించగల సృజనాత్మకశక్తి సంపన్నుడు శ్రీ సత్యజిత్‌రాయ్ అని శ్రీ ఎస్. కె. రాయ్ తెలియచేశారు.

భారతదేశ ప్రస్తుతస్థితిగతులకు ఆ చలనచిత్రం ఒకఅద్దంలాంటిదనిఅన్నారాయన. శ్రీ రాయ్‌కిప్రభుత్వం ఆర్థికంగా సహాయంచేసిందనీ. ప్రజాప్రగతికి ప్రభుత్వం అలాదోహదం చేకూరుస్తున్నదనీ ఆయన తెలియచేశారు.

శ్రీ రాయ్ నిర్మించిన ఆచలనచిత్రం "అతిసుందరం" ఈదశాబ్దంలోనిర్మించబడిన మహా చలనచిత్రాల్లో ఒకటి" అని హుబ్లీ వర్ణించారు. దానిని గంభీరమైనదని ఆయనవర్ణిస్తూ అందు మానవులమధ్యగల సంబంధ బాంధవ్యాలను తెలియచేసినవిధానం ప్రపంచం యావత్తు హర్షింపతగినదిగా ఉన్నదన్నారు.

"మూన్ బర్డ్" అనే కార్టూన్ చిత్రం నిర్మించినందుకు హుబ్లీకి ఈ ఏడాది అకాడమీ బహుమానం లభించింది.

"అపూర్ సన్సార్" అద్భుతం, హృదయంగమం, అమోఘం"గాఉన్నదని టెలివిజన్ ప్రొడ్యూసర్ లారీ ఫ్రెయిబెర్గు అభినందించారు. తాను భారతీయ చలనచిత్రం చూడటానికదే తొలిసారి అన్నారాయన.

తాను తిలకించిన బ్రహ్మాండమైన చలనచిత్రాల్లో అదొకటని చిత్రనిర్మాణంలో పనిచేసే జాన్ బర్క్ చెప్పారు "భారతీయ ప్రజల జీవితరీతులు యథార్థంగా కనిపించే" కళాఖండమన్నారు.

ఆచిత్రం తనకు బాగా నచ్చినదనీ, శ్రీ రాయ్ నిర్మించిన మూడుచిత్రాలలో అది అద్భుతంగా ఉన్నదనీ శ్రీమతిఎఫ్. ఎల్. డ్రమ్ తెలియచేశారు

భారతీయచిత్రాలను అమెరికన్‌లు హర్షించటం రోజురోజుకూ అధికమవుతున్నదని ఆచలనచిత్రం డిస్ట్రిబ్యూట్ చేసే ఎడ్వర్డు హారిసన్ భార్య చెప్పింది క్రిందటి దఫాకంటే రాత్రి ప్రేక్షకులు ఎంతో ఉత్సాహవంతంగాఉన్నారన్న దామె.

"బ్రహ్మాండమైన భారతీయ చలనచిత్రాలకు అదొక చక్కటిమచ్చుతునక"అని యూనిసెఫ్ అధికారి ఒకరు అన్నారు.

శ్రీ రాయ్ నిర్మించిన చిత్రాలను అమెరికన్ ప్రేక్షకులు ఎంతో మెచ్చుకొంటున్నారని, "వరల్డ్ ఆఫ్ అపూ" కూడా వారికి నచ్చుతుందని తాను ఆశిస్తున్నాననీ, అమెరికన్ ప్రేక్షకులు ఎలాహర్షిస్తున్నారో వచ్చే వారం మరింత విశదమవుతుందనీ హారిసన్ అన్నారు. మంగళవారంనుంచి ఈ చలన చిత్రం పబ్లిక్ ప్రదర్శనలు ప్రారంభమయినవి.

న్యూయార్క్ తర్వాత లాస్ ఎంజలెస్‌లో ప్రదర్శిస్తామనీ, అలా అమెరికాలో వివిధనగరాల్లో ప్రదర్శనలు జరగవచ్చునని తాను విశ్వసిస్తున్నాననీ హారిసన్ తెలియచేశారు.

అస్సాం ప్రభుత్వంలో పార్లమెంటరీ కార్యదర్శి రాజీనామా

షిల్లాంగ్, అక్టో 9

అస్సాం ప్రభుత్వ గిరిజన వ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ పులాల్ మలియా రాజీనామా ఇచ్చారు. అధికార భాషా వివాదముపై రెండుభాషల ఫార్ములాకు గిరిజన నాయకుల ప్రాతికూల్యం ఫలితంగా ఆయన రాజీనామా ఇచ్చాడు. శ్రీ పులాల్ మలియా గిరిజన యూనియన్ టికెట్‌పై ఎన్నికయ్యాడు.

చక్కెరధరలలో ఫ్యాక్టరీలు, రైతులహాటాలు

టారిఫ్ కమిషన్ పరిశీలనకు పంపడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టో 9

చెరుకుధరలనుఫ్యాక్టరీలూ, చెరుకు రైతులూ పంచుకునే దృష్ట్యా ధరల నిర్ణయసూత్రాన్నిసవరించేవిషయాన్ని భారతప్రభుత్వం టారిఫ్ కమిషను పరిశీలనకు పంపిందనీ, ప్రస్తుతసిద్ధాంతాన్ని అమలు జరపడంలోవున్న ఇబ్బందులను బట్టి, పరిశ్రమలూ, చెరుకు రైతులవద్దనుంచి విజ్ఞప్తులను బట్టి యీసమస్యను తిరిగి పరిశీలించాలని భారతప్రభుత్వం భావించినదనీ కేంద్రవాణిజ్య పరిశ్రమలమంత్రిత్వశాఖ ఒక పత్రికాప్రకటనలో తెలియజేసింది, ఆప్రకటనలో ఇంకా ఇలావుంది:-

టారిఫ్ కమిషను పంచదారధరను గురించి, పరిశ్రమకు చెల్లించే సరసమైన ధరనుగురించి తమనివేదికలో ఇచ్చినఖర్చు మెథ్యాలుదృష్ట్యా ఆ సమస్యను కూలంకషంగా పరిశీలించి ప్రస్తుతవిధానాన్ని మార్చుచేస్తూగాని లేక అఖిలభారత లేక ప్రాంతీయ ప్రాతిపదికపై ఒక కొత్తసూత్రాన్ని సూచించాలనీటారిఫ్ కమిషన్‌నుకోరారు. ఆవిధానం సులభమైనదిగానూ, తేలికగా అమలుజరిగేదిగానూ చెరుకు రైతులకు తేలికగా అర్థమయ్యేదిగానూ వుండాలనికూడా కోరడం జరిగింది.

పంచదారధరను రైతులూ, పరిశ్రమవారూ భరించే విషయంలో పునరావాసానికి పరిశ్రమ కోరిన అలవెన్సు సమర్థనీయమైనదీకానిదీ, ఐతే రేటు ఎంతవుండాలన్న విషయాన్ని కూడా కమిషన్ పరిశీలిస్తుంది.

ఫ్యాక్టరీలవద్ద ధరలు నిర్ణయించిన ప్రాంతాలకుకూడా ఆధరలసిద్ధాంతం వర్తిస్తుందా అన్న విషయం, వర్తించని పక్షంలో కంట్రోళ్ళువున్న సంవత్సరాలలో ఫ్యాక్టరీలకు కల్పించే ప్రత్యేక సౌకర్యాలను పరిశ్రమలవారూ రైతులూ ఏవిధంగా పొందాలో కూడా కమిషన్ పరిశీలిస్తుంది. ధరల నిర్ణయ విధానం ప్రభావం పెద్దపెట్టుబడితో పెట్టే, కొత్త పంచదార ఫ్యాక్టరీలపై ఏవిధంగావుంటుంది, వాటికి ఏవైనా మినహాయింపులుకలిగించాలా అన్న అంశాలనుకూడా పరిశీలిస్తారు. సాధ్యమైనంత త్వరలో తమనివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసినదిగా కమిషన్‌ను కోరారు."

లావోసుకు యు.ఎస్. సహాయం నిలిపివేత

వాషింగ్‌టన్, అక్టో 9

లావోస్‌కు ఇచ్చే సైనిక సహాయాన్ని తాత్కాలికంగా తమ ప్రభుత్వము ఆపివేసినదని యు.ఎస్. స్టేట్ డిపార్టుమెంట్ అధికారులు స్పష్టం చేశారు.

ప్రకటన

హైద్రాబాదు వాటర్ వర్క్స్ డివిజనులో అత్యవసరమైన నియామకాల క్రింద మీటర్ రీడర్స్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులను భవనాల విభాగపు ఛీఫ్ ఇంజనీరు కార్యాలయానికి 1960 అక్టోబరు 25 వ తేదీ వరకు అందునట్లు పంప

సంగీతంలో డిగ్రీకోర్సు

ప్రవేశ పెట్టుటకు ఉస్మానియా యూనివర్సిటీ అకాడెమిక్ కౌన్సిల్ నిర్ణయం

హయిద్రాబాద్, అక్టో 9

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ డి- ఎస్. రెడ్డి అధ్యక్షత న అకాడెమిక్ కౌన్సిల్ వారు నిన్న సమావేశమయి ఆర్టుస్ ఫాకల్టీ అధీనములో సంగీతంలో డిగ్రీ కోర్సును ప్రవేశ పెట్టాలన్న సిండికేట్ నిర్ణయాన్ని ఆమోదించారు.

ఈ విషయాన్ని పరిశీలించుటకు శ్రీమతి రుక్మిణీదేవి అరండేల్ (ఎం. పి.) అధ్యక్షురాలుగా మద్రాసువిశ్వవిద్యాలయ భారతీయ సంగీత శాఖాధ్యక్షుడు ప్రొ. పి. సాంబమూర్తి, ఆలిండియా రేడియో, హైదరాబాద్ స్టేషన్ డైరెక్టర్ శ్రీ జి. పి. ఎస్. నాయర్ ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎజుకేషన్ డిపార్టుమెంటు డైరెక్టర్ శ్రీ జి. ఎన్. దాస్, సంగీత నాట్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. ఎన్. దంతాలేలతో కూడిన ఒక ఉపసంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం లోగా వేసియున్న సంగతి తెలుసుకుంటే

ఆ సంఘంవారు ప్రస్తుతం హయిద్రాబాద్‌లో ఉన్న సంగీతపాఠశాలను సంగీత నాట్య కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి అందులో రెండుకోర్సులను ప్రవేశ పెట్టాలన్నారు. అందులో ఒకటి మూడేండ్ల వ్యవధితో కూడిన ఉదయము సాయంత్రము తరగతులు గలిగినది. రెండవది రెండేండ్ల కాల పరిమితి కలిగిన ఫుల్ టైమ్ కోర్సుగలది. దాన్ని రెండేండ్ల కోర్సు తర్వాత థియరీ, ప్రాక్టికల్స్‌లో పరీక్షలు జరిపించి అందులో ఉత్తీర్ణులయినవారికి "సంగీత విశారద" బిరుదులివ్వబడును మూడేండ్లకోర్సును పూర్తిచేసిపరీక్షలో నెగ్గినవారికి "ప్రవేశిక" డిప్లొమాఒసగబడును.

కర్ణాటక సంగీతంలో గాత్ర,వీణా, వయొలిన్, గోటు వాద్యములలోను, హిందుస్తానీ సంగీతంలోను శిక్షణఒసగబడును.

పేడియాట్రిక్స్‌లో ఎం.డి.కోర్సును ప్రవేశ పెట్టాలన్న యూనివర్సిటీసిండికేట్ వారిప్రతిపాదననునిపుణులనలహా తీసుకొనుటకై ఫ్యాకల్టీఆఫ్ మెడిసిన్‌కు అకాడెమిక్ కౌన్సిల్ వారు పంపించారు.

ఎం. ఇ డి. కోర్సుకు ప్రవేశాన్ని కోరేవారిని పరీక్షించి పద్ధతిని ప్రవేశ పెట్టాలన్న కాలేజ్ ఆఫ్ ఎజుకేషన్ ప్రిన్సిపాల్ సలహాను అకాడెమిక్ కౌన్సిల్ వారు ఆమోదించారు.

ఉద్యోగాలిచ్చేప్పుడు ఆమెరికాలోని పీట్స్‌బర్గుయూనివర్సిటీవారిఎం ఇడి.ని బి. ఇడి తో సమానముగా పరిగణించుటకు కౌన్సిల్ ఆమోదించినది.

రెండేండ్ల డిగ్రీ కోర్సు విద్యార్థుల సౌకర్యార్థమై 1961 మార్చి, సెప్టెంబర్లలో మరో రెండు పరీక్షలు పెట్టాలన్న వైస్‌చాన్సలర్ అభిప్రాయాన్ని కూడ కౌన్సిల్ ఆమోదించినది. ఈ విషయాన్ని పరిశీలించుటకు శ్రీ అలీ అక్బర్, డా॥ ఎస్. వి. సుబ్బారావు ఆర్టుస్, కామర్స్, సైన్స్ ఫాకల్టీ, డీనులతో కూడిన ఒక ఉపసంఘము కూడ వేయబడినది.

బద్రికా కళాశాలలో ఎకనమిక్స్ కూడ బోధింపబడుటచే దాన్ని ఇక ముందు "బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనమిక్స్"అని వ్యవహరించుటకు కౌన్సిల్ ఆమోదించినది.

హైద్రాబాద్‌లోని ముస్లిం శాస్త్ర కళాశాలలో అరబ్బీని రెండవభాషగా ప్రవేశ పెట్టుటకు కూడ కౌన్సిల్ ఆమోదించినది.

పై తరగతిలో చేర్చుకొనుటకు హైయర్ సెకండరీ మల్టీపర్పస్ సర్టిఫికెట్ కోర్సును (12 వ తరగతి) పి. యూ. సి. తో సమానముగా పరిగణించుటకు కౌన్సిల్ ఆమోదించినది, ఈ సందర్భములో తెలంగాణా కరికులంప్రకారం విద్యార్థి మొదటిపారే పాస్ కావలె, సగటున 35 శాతం మార్కులు రావలె అన్న నిబంధనను కూడ పడలించారు.

పి యు. సి. తరగతిలో ప్రవేశించుటకు హెచ్. ఎస్. సి. పరీక్షలో 35 శాతం మార్కులు రావాలన్న నియమాన్ని 40 శాతం రావాలని పెంచారు. విద్యార్థులకెట్టి భంగపాటు జరుగకుండ వారికి తగుఅవకాశమిచ్చుటకై ఈ నియమాన్ని ఏప్రిల్ 1962 నుండి అమలు పరచాలన్న వైస్ చాన్సలర్ ప్రతిపాదనను కౌన్సిల్ ఆమోదించినది.

శ్రీయుతులు ఏ. పి. రాజరత్నము, కె. వేదాంతాచారి రిటైర్ అయినందున ఏర్పడిన ఖాళీలో కౌన్సిల్ సభ్యులుగా కెమిస్ట్రీ శాఖలోని శ్రీ రంగనాథం, ఆర్టుస్‌కళాశాలలో ఇంగ్లీషు రీడర్ గావున్న శ్రీ నయీ మొద్దీన్ నిర్దీక్షిణి కోఆప్టు చేసుకున్నారు.

డా॥ సత్వాల్ కర్, ప్రొ॥ అలీ అక్బర్, డా॥ వి. ఎన్. శర్మ, డా॥ ఎన్. వి. సుబ్బారావు, డా॥ రామ్ లాల్ అకాడెమిక్ కౌన్సిల్ చేత స్థాయిసంఘానికి నామినేటు చేయబడినారు.

యూనివర్సిటీలో ప్రవేశాలిచ్చేటప్పుడు పాటించాల్సినదిగా తెలంగాణా ప్రాంతీయ సంఘంవారు సూచించిన సలహాను కౌన్సిల్ వారు ఆమోదించారు.

మూడు నెలల కఠినశిక్ష

తప్పుడు సమాచారమిచ్చి ఉద్యోగం సంపాదించుకున్నందుకు

కొత్తఢిల్లీ, అక్టోబరు 9

కేంద్ర ట్రాక్టర్ల సంస్థలో గుమస్తా శుభకరన్ నాథ్ తాను పట్టభద్రుడనని పెద్దూళ్లు కులానికి చెందిన వాడనని తప్పుడుసమాచారమిచ్చి ఉద్యోగాన్ని సంపాదించుకొన్నందుకు మూడునెలల కఠినశిక్ష విధింపబడినది.

కాంబోడియాఆధిపత్యానికినరోదం రాజీనామా?

నీస్ (దక్షిణఫ్రాన్స్), అక్టో 9

కాంబోడియా అధిపతి ప్రిన్స్‌నరోదంసిహనౌక్ (గత జూన్17ననే యీ ఆధిపత్యం స్వీకరించాడు) తన పదవి నుండి రాజీనామా యిచ్చి వైదొలగదలుస్తున్నానని యిక్కడ నిన్న ప్రకటించాడు,

న్యూయార్క్ నుండి నరోదం యిక్కడికి వచ్చాడు. ఇక్కడాయన ఒక ఆసుపత్రిలో చేరాడు. వచ్చేనెల మధ్యభాగం వరకు ఆయన ఆసుపత్రిలోనే ఉంటాడు. ఆయన ఎందుకు ఆసుపత్రిలో చేరినదీ తెలియరాలేదు.

ఆసుపత్రినుండి విడుదలైన తరువాత నరోదం ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌ను ఇతర బరోపానాయకులను కలిసిన తర్వాతగాని స్వదేశానికి వెళ్ళడట.

ప్రిన్స్ నరోదంసిహనౌక్ 1955 వరకూ కాంబోడియా పాలకుడుగా ఉన్నాడు. తనతండ్రి నరోదం సురమరిత్‌కు అనుకూలముగా రాజ్యత్యాగం చేశారు. పిమ్మట ఆతడు ప్రధానిగా గత ఏప్రిల్ 18 వరకూ ఉన్నాడు: అంతకు 10 దినాలక్రితమే ఆతనితండ్రి మరణించాడు. రీజెన్సీకౌన్సిల్ రాజీనామా అనంతరం తిరిగి నరోదం కాంబోడియా అధిపతి అయ్యాడు.

నేడే 50 వ సంయుక్త రోజు
ఆటలు : 6-30 మరియు 9-30
హైద్రాబాద్ మూవీస్ సమర్పించు
జల్సా రాయుడు
(తెలుగు)
(సారథి స్టూడియోలో తీయబడిన చిత్రము)
జమ్‌ఖుద్ - హైద్రాబాదు
రాజేశ్వర్ - సికింద్రాబాదు
—వాణి ఫిల్మ్స్ విడుదల.
(Trupix)

నగర వార్త

నీటి సరఫరాకు ఆటంకం

మాసాబ్ టాంక్‌దగ్గర వాటర్ వర్క్సుశాఖవారు జంక్షన్ పనిని చేసుకోటానికి వీలుగా దిగువ ప్రాంతాలలో అక్టోబరు 11 వ తేదీ ఉదయం 9 గంటల తర్వాత నీటిసరఫరా ఆపు చేయబడుతుందని తెలియ జేయబడుతున్నది. నీటిసరఫరా మరల మరునాడు ఉదయము 5 గంటలనుండి ప్రారంభమవుతుంది. కాబట్టి ముందుగానే నీరు నిల్వజేసుకోవలసిందిగా ప్రజలు కోరబడుతున్నారు. నీటి సరఫరా ఆపుచేయబడే ప్రాంతాలు:-

హైద్రాబాదు పురపాలక సంఘములో "ఎ" వార్డు, సుల్తాన్‌బజార్, ఇసామియాబజార్, అంబర్‌పేట; కాచిగూడ, బర్కత్‌పుర తప్ప హెచ్. ఎం. సి. లోని బి. సి. వార్డులు, జియాగూడ, సబ్జిమండి, ముస్తాఫాపూరా, దిలావర్ గంజ్, రజ్‌దార్ ఖాన్ పేటలు తప్ప హెచ్. ఎం. సి. లోని ఇ. డి. వార్డులు. హెచ్. ఎం. సి. లోని ఎఫ్ వార్డు, బంజారాహిల్స్, పంజాగుట్ట, సోమాజిగుడ, బేగంపేట, సనత్‌నగర్‌లతో కలిపిన హెచ్. ఎం. సి. లోని "ఎ" వార్డు. సికింద్రాబాదు మునిసిపల్ ప్రాంతం, సికింద్రాబాదు కంటోన్‌మెంటు ప్రాంతం, ఉస్మానియా విశ్వవిద్యాలయము, సికింద్రాబాదు రైల్వే ప్రాంతము.

ఉరుదూ పాఠ్యగ్రంథం

బి. ఏ., బి. ఎస్. సి, బి. కామ్, 3 సంవత్సరాల డిగ్రీకోర్సు ఉరుదూ సెకండ్ లాంగ్వేజి పరీక్షకు పాఠ్యపుస్తకముగా ప్రొ. ఎ. క్యూ. సర్వరీచే రచింపబడిన "ఉరుదూ కీ అదబీ తారీఖ్"తోపాటు "ఇదారే అదబ్యాత్ ఉరుదూ"-చే ప్రకటింపబడిన "ముక్తసిర్ తారీఖ్-ఎ-ఉరుదూ", అనే పుస్తకముకూడా నిర్ణయింపబడినట్లు పై పరీక్షకు కూర్చునే అభ్యర్థులు మాచారార్థమై ఉస్మానియా విశ్వవిద్యాలయంచే ప్రకటింపబడింది. 1961, 1962లో జరిగే పరీక్షలకు యీరెండు పుస్తకాలుకూడా నిర్ణీత పాఠ్యగ్రంథాలుగా పరిగణింపబడుతాయి.

కార్మిక సంఘాల నమోదు

కార్మిక సంఘాల చట్టము క్రింద రెండు సంఘాలు నమోదు చేయబడినవి:

1. లారీ వర్కర్లసంఘము, అగ్రహారము, ఏలూరు (ప.గోదావరిజిల్లా) దీనికి అధ్యక్షుడు. కోశాధికారి శ్రీ ఎం. రాములు, కార్యదర్శి శ్రీ ఎ.వి. సుబ్బారావు, 2. కర్నూలు ప్రెస్ వర్కర్ల సంఘము, 18/49సి; నాగప్ప వీధి, ఫోర్టు, కర్నూలు. దీనికి అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రయ్య, కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తి.

పారిశ్రామిక వివాదం

హైద్రాబాదు, సనత్‌నగర్‌లోని హింద్ పొగాకు, సిగరెట్టు కంపెనీ లిమిటెడ్ యజమానులకూ, పనివారలకు మధ్య శ్రీ కె. ఆర్. సుబ్రహ్మణ్యము ఉద్యోగమునుండి తొలగింపబడిన విషయములో ఏర్పడిన పారిశ్రామిక వివాదము పరిష్కారము నిమిత్తము హైద్రాబాదులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నిబేడింపబడింది.

ప్రకటన రద్దు

ఖమ్మంజిల్లా ఎల్లందు తాలూకా చింతలంకలో పులిని ఎవరూ చంపలేదనీ, అసలు ఆప్రాంతాలలో చాలా కాలమునుంచి ఎవరూ పులివాత పడినట్లు వార్తలులేవని తెలియ జేయబడుతున్నది. కాబట్టి ఈమధ్య అటవీ శాఖ ప్రధానరక్షణాధికారి జారీచేసిన ప్రకటన రద్దు చేసుకోబడుతున్నది.

స్నేహసమాజ

తృతీయ వార్షికోత్సవం

స్నేహసమాజపు తృతీయ వార్షికోత్సవము శ్రీ పోణంగి అప్పారావు ఆధ్వర్యమున 8వ తేదీ రాత్రి చిక్కడపల్లిలో జరిగింది. విశోద కార్యక్రమం ముందు శ్రీఅప్పారావు సమాజం జరిపిన ఆటల పోటీలలో నెగ్గినవారికి బహుమతులొసంగినారు. బాలకులు, యువకులు కళలను పోషించటానికి ముందడుగు వేయటం చాలా ముదావహం అని పేర్కొంటూ స్నేహసమాజము కార్యకర్తల్ని ఆయన అభినందించారు. శ్రీ పాతూరి శ్రీరామశాస్త్రి, శ్రీ ఎ. ఆర్. కృష్ణకూడా మాట్లాడారు. అనంతరం కుమారికలు ఉమ, సుధల నృత్యాలు ప్రదర్శింపబడినవి. తుఫాన్, చివరకు మిగిలేది, బంగారు సంకెళ్ళు, అను ఏకాంకికలు ప్రదర్శింపబడినది. మధ్యన నర్సింగ్ బృందమువారి ఆర్కెస్ట్రాయితముగా లలిత సంగీత కార్యక్రమముకూడా జరిగింది. అంత్యమున కార్యదర్శి అభివందనములతో కార్యక్రమములు ముగిసినవి.

లేఖిపాళి

ఎం.ఓ.ఎల్. కోర్సు ఆవశ్యకత ఆర్యా,

మన ఉస్మానియా విశ్వవిద్యాలయమున దాదాపు గత 6 7 సంవత్సరములనుండి ప్రాచ్యభాషలలోపరీక్షలు నిర్వహించ బడుచున్నవి, ఈ పరీక్షలు ఎం ట్రెన్సు డి. ఓ. యల్. బి. ఓ. యల్. అను పేర్లతో సంస్కృత, ఆంధ్ర, హిందీ, ఉరుదూ భాషలలో జరుగుచున్నవి. వీనికి ప్రతి సంవత్సరము దాదాపు ఐదు వందల మంది విద్యార్థులు హాజరగుచున్నారు

ఈ పరీక్షలలో కృతార్థులైనవారు విద్యాశాఖలో ప్రాచ్యభాషా పండితులుగా నియమితులగుచున్నారు. కాని వీరికి విద్యాశాఖోద్యోగులకుగల సౌకర్యములు పూర్తిగా లేవు. ఎట్లన బి ఓ. యల్. లో కృతార్థులైనవారు ఆపైన చదువుట కవకాశములు లేక అంతటితోనే యుండిపోవుచున్నారు. పైపరీక్షలకు చదువుకొనుఅవకాశమే లేనిచో విద్యాశాఖకు ఉద్యోగులు దొరకుటయే కష్టమగును. అట్టియెడ తక్కిన వారికిగల సౌకర్యమునే ఈ ప్రాచ్యభాషా పండితులును పొందునట్లు ఈ ప్రాంతపు ఏకైక విశ్వవిద్యాలయమున ఎం. ఓ. ఎల్.ను పెట్టగోరుచున్నాను. లేదా ఎం.ఎ. కు కూర్చుండు అవకాశమునైనను కల్పించ వలయును. బి.ఓ.ఎల్. పాఠ్య ప్రణాళిక ఎం. ఎ. కన్న హెచ్చు స్థాయినే కలిగియుండుటచే సందేహించ నక్కరలేదు. ఎం.ఓ.ఎల్. పరీక్షలను మద్రాసు, అణ్ణామలై మున్నగు విశ్వవిద్యాలయములు నిర్వహించుచునే యున్నవి.

కావున మన విశ్వవిద్యాలయము వారును వచ్చే విద్యా సంవత్సరము నుండియే ఎం.ఓ.ఎల్.ను పెట్టుటగాని ఎం.ఎ.కు అనుమతించుటగాని జరుగవలయును, అప్పుడే ఈ ప్రాంతపు ప్రాచ్య భాషా బోధకులు అభివృద్ధిని పొంది ఈప్రాంతపు విద్యార్థుల శ్రేయస్సుకు తోడ్పడుదురు. కావున ఈవిషయమును, విశ్వవిద్యాలయాధికారులును, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారును, తెలంగాణాప్రాంతీయసంఘమువారును సహృదయతతో సాకల్యముగా పరిశీలింప గోరుచున్నాను.

ఇట్లు
గన్నవరపు రాములు
తెలుగు పండితుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంకరపల్లి.

ఇద్దరు మధ్యప్రదేశ్ పోలీసు ఉద్యోగులకు రాష్ట్రపతి పతకాలు

న్యూఢిల్లీ, అక్టో 9

మధ్య ప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన ఛత్రపూర్ జిల్లాలోని పోలీసు సబిన్‌స్పెక్టరు శ్రీబసంత్‌ప్రసాద్ దూబే పోలీసుకానిస్టేబులు శ్రీ బాల్‌బహదూర్‌లు ఈసంవత్సరం మే 30వ తేదీన బందిపోటు దొంగల ముఠాను ఢీకొని, ప్రాణాలకు లెక్క చేయకుండా, వారితోపోరాడి ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు పరిగణనగా వారికి రాష్ట్రపతి పతకాలు బహూకరించబడ్డాయి. ఆసంఘర్షణలో ఇన్‌స్పెక్టర్ దూబేకి కుడిచేతి ఎముకపై తుపాకి దెబ్బ తగలడంవల్ల ఆచేతిని తీసివేయవలసివచ్చింది. పోలీసు కానిస్టేబులు బాల్‌బహదూర్ ఎడమచేతి మీదుగా తుపాకి గుండు దూసుకుపోయింది, దాని నిలక్ష్యపెట్టకుండా ఆయన దొంగల ముఠానాయకుడు జ్వాలాను కాల్చిచంపారు. జ్వాలాను పట్టుకున్నవారికి 5,000 రూపాయల బహుమానం యిస్తారని లోగడ ప్రకటించారు.

నేపాల్‌కు 26న్నర లక్షల భారతసహాయం

ఖాట్మండు, అక్టో 9

మొన్న ఇక్కడ కుదిరిన రెండు ఒప్పందాలప్రకారం నేపాల్‌లో త్రిభువన విశ్వవిద్యాలయ భవననిర్మాణానికి, జాతీయ శిల్ప ప్రదర్శనశాల ఏర్పాటుకు భారతదేశం 26 లక్షల 50 వేలు సహాయం ఇవ్వనున్నది. ఇందులో 20 లక్షలు సైన్స్ కళాశాల భవనం, గ్రంథాలయాల నిర్మాణానికి ఉపయోగింపబడుతుంది.

రాజమండ్రిలో గాంధీ జయంతి

రాజమండ్రి, అక్టో 8

గాంధీజీ జయంతి ఉత్సవాలు రాజమండ్రి పట్టణప్రజాపార్టీ ఆధ్వర్యమున విక్రమ హాలులో వైభవముగా జరిగాయి.

ఉదయం శ్రీఏ.వి. నాగేశ్వరరావు (యం. యల్. ఎ.) చే సుబ్రహ్మణ్యమైదానంలో జండాప్రతిష్ఠాపన జరిగిన తదుపరి శ్రీ చింతారామమూర్తి ఉపనిషత్ పఠనముతో కార్యక్రమము ప్రారంభింపబడినది. శ్రీ పిండిపోళ్లు వెంకటరాయుడు భాగవతపఠనము-ప్రహ్లాదచరిత్రను, శ్రీదశిక సూర్యప్రకాశరావు తులసీరామాయణపఠనము చేసిరి.

సాయంకాలం విక్రమ హాలులో డా॥ ఎ.వి. నాగేశ్వరరావు అధ్యక్షతన సభజరిగింది. పలువురు పసంగించారు.

విజయవాడలో దిగిన ఒరిస్సా విమానం

విజయవాడ, అక్టో 9

ఒరిస్సా ఫ్లయింగ్ క్లబ్బుకు చెందిన ఒక విమానం నిన్న వుదయం భువనేశ్వరిలో బయలుదేరి విశాఖపట్టణములో పెట్రోలు నింపుకొని హైద్రాబాదుకు బయలు దేరింది. దారిలో గన్నవరంలో కూడా పెట్రోలు నింపుకోవలసివచ్చి, గన్నవరం విమానాశ్రయానికి దారితెలియక ఇక్కడి లయోలా కాలేజి గ్రౌండ్సునే విమానాశ్రయంగా భావించి నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు గ్రౌండ్సులో దిగింది.

ఈ విమానంలోవున్న రంగపూర్ రాజా, ఒక మెకానిక్ కూడా క్షేమముగా ఉన్నారు. విమానానికి కూడా నష్టం జరుగలేదు. కాని దానిచక్రాలు బురదలో కూరుకుపోయాయి. విద్యార్థుల సాయంతో విమానాన్ని మెరకను పెట్టారు.

ఈ సంఘటన జరిగిన తర్వాత రంగపూరు రాజా కారులో హైద్రాబాదు వెళ్ళారు. (స్వ.వి.)

హైద్రాబాదు ఉన్ని కేంద్రసహకార సంఘం

ఐదవ వార్షిక సమావేశవిశేషాలు

హైద్రాబాద్, అక్టోబర్ 9

హైద్రాబాదు ఉన్నిపరిశ్రమ కేంద్ర సహకార సంఘము లిమిటెడ్ పంచమ వార్షిక సర్వసభ్య సమావేశం అక్టోబర్ 6వ తేదీన మధ్యాహ్నము 2-30 గంటలకు ప్రశాపగిర్జీకోఠీలో సంఘాధ్యక్షుడు శ్రీ మల్లప్ప కొల్లూరు లేని కారణముగా ఉపాధ్యక్షుడు శ్రీదర్గ దుర్గయ్య అధ్యక్షతన సమావేశమైనది.

ఈ సమావేశాన్ని గ్రేటర్ హైదరాబాదు మేయర్ శ్రీ వేద్‌ప్రకాశ్ దుసాజ్ ప్రారంభించారు. ఈ సందర్భములో శ్రీమతి సుశీలా విద్యాలంకృత్య, శ్రీయుతులు పి. వి. నరసింహారావు, కె. సుదర్శన్ ఉన్ని పరిశ్రమాభివృద్ధిని, ఉన్నిసహకార సంఘాల వ్యాపారాన్ని ప్రశంసిస్తూ శ్రీయుతులు కొల్లూరు మల్లప్ప,దర్గదుర్గయ్య ఇంకా తదితరులు ఈ పరిశ్రమాభివృద్ధికైసేసిన కృషిని కొనియాడారు.

1959-60 సంవత్సరపు సంఘ వార్షిక నివేదికను కార్యదర్శి శ్రీ ఎన్. నరసప్ప చదివి సమర్పించారు. వ్యాపారములో వచ్చిన లాభనష్ట నివేదికకూడ సమర్పించబడినది. కొద్దిపాటి చర్చ తర్వాత 1960-61 సంవత్సరానికి బడ్జెట్ ఆమోదింపబడినది. తరువాత అధ్యక్షుని అంగీకారంతో సమావేశము ఎదుట పెట్టబడిన కొన్ని ప్రతిపాదనలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

తరువాత కార్యక్రమము ప్రకారము అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు ఎన్నిక జరుగవలసి వచ్చినప్పుడు,తమ వాటా విలువలను చెల్లించని ప్రాథమిక ఉన్ని నేత సహకార సంఘాలు నిమయమావళి ప్రకారము ఈ ఎన్నికలలో పాల్గొన వీలులేదని అధ్యక్షుడు రూలింగు ఇచ్చుటవల్ల 11 సంఘాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. మిగతా 30 సంఘాలు మాత్రమే ఈ యెన్నికలలోపాల్గొనిశ్రీయుతులుదర్గదుర్గయ్య ఎం.లక్ష్మయ్యలను అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు

6వ తేదీన జరిగిన రెండవ దిన సమావేశములో పదవీ విరమణ జరిగిన 5 గురి స్థానములో 1960-1961 సంవత్సరానికి ఈదిగువవారు సంఘాల ప్రతినిధులుగా ఎన్నికైనారు.

వరంగల్, ముల్కనూరు, తాండూరు, జోగిపేట, కరీంనగర్.

ఈ దిగువ సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు:

సిద్దిపేట, అమిస్తాపూర్, గుండారాంపల్లి, దేవీబాగ్, కరీంనగర్, ముల్కనూరు, వరంగల్, తాండూరు, జోగిపేట వారితో పాటు ఎక్స్‌ఆఫీస్ సభ్యులుగా హ్యాండ్లూము డైరెక్టర్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డైరెక్టరు,శ్రీ ఎం. లక్ష్మీనర్సయ్య.

అధ్యక్షుడు శ్రీ దర్గ దుర్గయ్య అభివందనములతో 6వ తేదీన మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం సమాప్తమయినది.

కావలి మునిసిపాలిటీ

యేర్పాటుకై గవర్నర్ అభిమతం

హైద్రాబాదు, అక్టోబర్ 9

నెల్లూరు జిల్లాలోని సర్వేయపాలెం, మాతేనేనిపాలెం, వడ్డెవారిపాలెం గ్రామాలను కలిపి కావలి మునిసిపాలిటీని యేర్పరచుటకు గవర్నర్ తనఅభిమతాన్ని వ్యక్తపరచారు. ఇందుకు ఆ ప్రాంతీయులెవరికైన యెట్టి అభ్యంతరమున్న అక్టోబర్ 6 వ తేదీను డి ఆరు వారాలలోపల మునిసిపల్ పరిపాలనా శాఖ కార్యదర్శికి తెలుపవలసి వుంటుంది.

ఒంగోలు పట్టణ వ్యాపారస్తుల సంఘం

ఒంగోలు, అక్టో 9

ఒంగోలు పట్టణ వస్త్ర వ్యాపారస్తుల 16వ వార్షికోత్సవము యీనెల 2 వ తేదీన జరుపబడెను.

ఈ సందర్భమున జరిగిన బహిరంగ సభకు శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశ్రేష్ఠి (రిటైర్డు జడ్జి) అధ్యక్షత వహించిరి. వీరు తమ అధ్యక్షోపన్యాసములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వర్తకుల విలువ గమనించలేదనియూ, అన్ని ఇతర దేశములలో వర్తకులకు వివిధ రంగములలో ప్రాధాన్యము యివ్వబడుచున్నదనియూ చెప్పిరి. తదుపరి సంఘ కార్యదర్శి శ్రీ తాతా శ్రీరాములు నివేదిక చదివిరి. శ్రీ జూలూరి వీరేశలింగము గుప్త (ప్రదేశ్ స్వతంత్ర పార్టీ కోశాధికారి) సభను ప్రారంభించిరి.

తదుపరి శ్రీయుతులు జూలూరి వీరేశలింగంగుప్త, కె.ఆర్.కృష్టయ్యశ్రేష్ఠి, గెల్లా కేశవరావు, అన్నవరపు సుబ్బారావులకు శ్రీ నున్నా పున్నయ్య సన్మాన పత్రము సమర్పించిరి, వారు ఉచిత రీతిని సమాధానమొసంగిరి.

శ్రీ దేవతు కన్నయ్య ఆహూతుల గౌరవార్థం విందు గావించిరి.

పురపాలక సంఘ సమావేశము

ఇటీవలనే జరిగిన పురపాలక సంఘ సమావేశములో శానిటరీ శాఖలో పనిచేయు పనివారల దుస్తుల నిమిత్తము రు. 5000/- మంజూరు చేయుచూ తీర్మానించిరి. పురపాలక సంఘ కమీషనరు పట్టణములో కుక్కలను చంపు విద్యుత్తు పరికరము కొనవలసినదిగా చేసిన ప్రతిపాదనను కౌన్సిల్ వారు త్రోసివేసిరి. ఒంగోలులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను, ప్రభుత్వము వారితో సంప్రదించి పురపాలక సంఘ అధీనముక్రింద చేర్చుకొనుటకుగాని లేదా యితర పురపాలక సంఘ పాఠశాలలో బాలికలను 4వ ఫారములో చేర్చుకొను పద్ధతిని నిలిపి వేయుటకుగాని, మరియొక ప్రత్యేక పాఠశాలను బాలికల కొరకు 4వ ఫారమునుండి నడుపుటకుగాని శ్రీ కొంబేటి శ్రీమన్నారాయణ తెచ్చిన ప్రతిపాదనకూడా త్రోసివేయబడెను.

అష్టావధాన ప్రదర్శనము

ఒంగోలు తాలూకాలోని టంగుటూరు గ్రామమునందు శ్రీ కొప్పరపు సీతారామ ప్రసాద్ అష్టావధానము కావించిరి.

ముదుసలి ఆత్మహత్య

మహాలక్ష్మమ్మ అను 60 సంవత్సరముల వయస్సు కలిగిన ఒక ముదుసలి స్త్రీ, బావిలోపడి ఆత్మహత్య చేసికొనెను. ఒంట్లో ఆరోగ్యము వలన ఆత్మహత్య చేసికొన్నట్లు తెలియుచున్నది. (మా.వి)

కాశ్మీర్ సమస్యా పరిష్కారం

పాకిస్తాన్ యుద్ధవిరమణ రేఖను ప్రాతిపదికగా అంగీకరించదట

రావల్‌పిండి, అక్టో 8

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ప్రస్తుత యుద్ధ విరమణ రేఖను ప్రాతిపదికగా తమ ప్రభుత్వం అంగీకరించబోదని పాక్ అధ్యక్షులు మహ్మదు అయూబ్ ఖాన్ ప్రకటించారు.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో పాక్ అధ్యక్షులు పర్యటిస్తూ రావల్‌పిండికు వచ్చారు. ప్రస్తుత యుద్ధ విరమణ రేఖను పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అంగీకరించవచ్చని కొందరు భావిస్తుండవచ్చునని కాని ఇది సరికాదని అయూబ్‌ఖాన్ అన్నారు. రావల్‌పిండి కళాశాలలో ప్రసంగిస్తూ కాశ్మీర్ లాంటి సమస్యను దీర్ఘకాలం అనిశ్చిత స్థితిలో ఉంచడం భారతదేశానికే నష్టకారి కాగలదనీ భారతదేశంలోని కొందరు ప్రజలు కాశ్మీర్ సమస్య పరిష్కృతమైనట్లే భావిస్తున్నారనీ అది పొరపాటని అన్నారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఈమధ్య సంయుక్త రాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించినప్పటి దృశ్యం:

ఎగుమతుల పెంపుదల అభివృద్ధి

ఎగుమతి కేంద్రాల స్థాపన: శ్రీ సతీశ్ చందర్ హితవు

బొంబాయి, అక్టో 9

వివిధ రకాల సరుకుల ఎగుమతి సౌకర్యాలను పరిశీలించి ఎగుమతులను అభివృద్ధి చేయడానికి "ఎగుమతి కేంద్రములను" నెలకొల్పాలని ఎగుమతుల అభివృద్ధిమండలి స్థాయీసంఘం చేసిన సిఫార్సును భారత ప్రభుత్వం సూత్రీ ప్రాయంగా అంగీకరించింది కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్ చందర్ అధ్యక్షత క్రింద ఈవారంలో యిక్కడ జరిగిన ఎగుమతుల అభివృద్ధి మండలి స్థాయీ సంఘంసమావేశంలో పైవిషయం వెల్లడించబడింది. భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ.యం.యం. మురుగప్ప చెట్టియార్, అసోసియేటెడ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ హెచ్.ఎం. విలియమ్స్,శ్రీఆర్.పి.ఖండేల్‌వాలా శ్రీఆర్. జి. సరాయియా, శ్రీ డి. యస్. జోషి, ఎగుమతుల పెంపుదల శాఖ డైరెక్టర్ శ్రీ యం పి మథూర్ ఈసమావేశానికి హాజరయిన వారిలో ముఖ్యులు.

భారతదేశ సరుకులు ముఖ్యంగా సంప్రదాయసిద్ధంగా ఎగుమతికానటువంటి గడ్డుసరుకులఎగుమతిని పెంపొందించడానికి మరో మూడు, నాలుగు ఎగుమతి కేంద్రాలను భారతదేశంలో నెలకొల్పడం అవసరమని కూడా ఈ సమావేశం భావించింది. ఇతర ఎగుమతి వ్యాపారులకు యిప్పుడు కల్పిస్తున్న అన్నిసౌకర్యాలూ ఈఎగుమతి కేంద్రాలకు కూడా కల్పించబడుతాయి.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర ఎగుమతుల పెంపుదల మండలి స్థాయీ సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, ఎగుమతి వ్యాపారులు తాము ఎగుమతిచేసే సరుకుల నాణ్యం సరైన ప్రమాణాలలో వుండేట్లు చూడడానికి తగిన విధానాలను అన్వేషించాలని సూచించారు.

సాహిత్యఅకాడమి కవిసమ్మేళనసభ

బహుమతినందిన గ్రంథ రచయితకు చెక్కు సమర్పణ

హైద్రాబాద్, అక్టో 9

నిన్నసాయంత్రం శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ